VISALAANDHRA, VIJAYAWADA, PHONE: No 376

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A-193

సంపుటి 8] విజయవాడ • 5 డిసెంబరు 1959 • శనివారం [సంచిక 236

700343

DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

ఐసెన్‌హోవర్ ప్రపంచ పర్యటన ప్రారంభం

వాషింగ్‌టన్, డిసెంబరు 4

అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రపంచ పర్యటనకై నేడు విమానంలో బయలుదేరి వెళ్ళారు. వీరివెంట ముందు అనుకొన్నట్లు విదేశాంగ మంత్రి హెర్టర్ వెళ్ళటంలేదు. హెర్టర్ ఐసెన్‌హోవర్‌ను పారిస్‌లో కలుసుకొంటారు

ఐసెన్‌హోవర్ బయలుదేరే ముందు హెర్టర్‌తోను, సేనానులతోను సంభాషించారు

నిర్దోషి కేసులో తీర్పు

మచిలీపట్నం, డిసెంబరు 4

విజయవాడలో ఇటీవల భార్యా కొడుకుల్ని హత్యచేశాడనే ఆరోపణపై అరెస్టు కాబడి, మచిలీపట్నంపై మన్సకోర్టులో విచారింపబడిన విజయవాడ ఎలెక్ట్రికల్ మూవింగ్ టెండింగ్ ఇంజనీరు శ్రీ బి. గజపతిరావు నాయుడును నిర్దోషియని కోర్టువారు తీర్పు నిచ్చారు.

విదేశీ పెట్టుబడిదార్ల దోపిడికి దేశాన్ని ఎరజేస్తున్న ధోరణి

ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ విధానాలను విమర్శిస్తూ రాజ్యసభలో శ్రీ భూపేష్ ప్రసంగం

దేశాన్ని మితిమీరిన రుణభారానికి గురిచేస్తున్న ప్రభుత్వవైఖరిపై విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

మన ఆర్థిక మంత్రిత్వశాఖవారు విపరీతమైన విదేశ రుణాలను తెచ్చి దేశాన్ని అప్పులపాల్జేస్తున్నారనీ, చివరికిది మన దేశాన్ని ప్రమాదంలో ముంచుతుందని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త హెచ్చరిక చేశారు.

విదేశ పెట్టుబడులను అదేపనిగా ఆహ్వానించి, వచ్చులబిడి దోపిడికి మన దేశాన్ని వదలివేస్తున్నారని కూడా ఆయన ఆర్థికమంత్రిని నిశితంగా విమర్శించారు

తన విదేశ యాత్రపై ఆర్థికమంత్రి ఇటీవల పార్లమెంటులో చేసిన ప్రకటనపై నేడు శ్రీ భూపేష్‌గుప్త చర్చను ప్రారంభిస్తూ ఈ హెచ్చరికను చేశారు.

ఆర్థిక మంత్రిత్వశాఖవారు ప్రకటించిన విదేశమారక ద్రవ్యం అప్పుల వివరాలను ఆధారం చేసుకొనే ఈ ఆరోపణను తాను చేస్తున్నానని శ్రీ భూపేష్‌గుప్త అన్నారు.

ఆయనింకా ఇలా చెప్పారు.

ఇంతకుముందు ఆర్థిక మంత్రిగావున్న శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ పద్ధతిని ప్రారంభించారు ఆ పద్ధతిని అరికట్టేందుకు బదులు ప్రస్తుత ఆర్థిక మంత్రి దానినే కొనసాగించుతున్నారు.

పశ్చిమ రాజ్యాల్లో అప్పులకోసం ప్రతియేడాది పర్యటించివచ్చే సంప్రదాయాన్ని ఏర్పరచుకొన్నది ఈ ప్రపంచం మొత్తంమీద ఇండియా ఆర్థిక మంత్రి ఒక్కరే అని చెప్పాలి

పశ్చిమదేశాల్లోని పెట్టుబడిదారుల చుట్టూ పెట్టుబడులకోసం తిరగడానికి ఆర్థిక రాయబారిగా శ్రీ బి. కె నెహ్రూను నియమించారుకూడా

తృతీయ పంచవర్ష ప్రణాళికాశాలంలో మనం పరిశ్రమలను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకోవాలనుకొంటున్నం అదేసమయంలో విదేశాలనుండి తెచ్చుకొంటున్న అప్పులను-వాటికి వడ్డీలను చెల్లించాలంటే మనకు సాధ్యంకాగలదా! ఈసమస్యను ఆర్థిక మంత్రి ఏ విధంగా పరిష్కరించదలచుకున్నారో తెలియడంలేదు ఆయన ప్రకటనలో దీని విషయమై ఎలాంటి సూచనకూడా లేదు.

కోటానుకోట్ల డబ్బు విదేశాలకు తరలింపు

విదేశ పెట్టుబడిదారులు మన దేశంలో పెట్టుబడులుపెట్టి ఈ విధంగా లాభాలను, పెట్టుబడులకు వడ్డీలను తరలించుకొనివెళ్ళే ధోరణిని వెంటనే అరికట్టవలసి వుంది మనదేశంలోని విదేశీపెట్టుబడులు 1948లో 288 కోట్ల రూపాయలుండగా నేడు 558 కోట్లవరకూ పెరిగింది. వీటిపై 1954-57 లో వచ్చిన మొత్తం లాభం 164 కోట్లు ఇందులో 52 కోట్లను మాత్రమే మరల పరిశ్రమలలో పెట్టుబడులుగా పెట్టడం జరిగింది తతిమ్మా మొత్తం విదేశాలకు తరలిపోయింది. మన దేశానికి యిలా జరగడం చాల ప్రమాదం.

శ్రీ టి యస్ అవనాశలింగం చెట్టియార్ (కాంగ్రెసు-మద్రాసు) మాట్లాడుతూ విదేశపెట్టుబడులను ఏవిధంగా స్వీకరించదలచారో ఆర్థిక మంత్రి స్పష్టం చేయవలసి వున్నదన్నారు. విదేశ పెట్టుబడిదారులు- మన ప్రభుత్వానికి పెట్టుబడులు పెట్టదలచారో లేక ప్రయివేటు పెట్టుబడిదారులతో భాగస్వాములు కాదలచారో తెలుసుకోవడం అవసరం. అంతేకాదు, ఏ మరతులపై విదేశీ పెట్టుబడిదారులతో మన దేశీయులు భాగస్వాములు కావడానికి ప్రభుత్వం అంగీకరించగలదోకూడా ఆర్థిక మంత్రి స్పష్టం చేయాలి అని శ్రీ చెట్టియార్ కోరారు.

కుంజ్రూ ధోరణి

స్వతంత్ర పక్ష్యుడు డాక్టర్ కుంజ్రూ మాట్లాడుతూ అత్యవసరమైన పరిశ్రమలను మాత్రమే ప్రభుత్వం నిర్వహించాలన్నారు. అన్ని పరిశ్రమలను ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా మనదేశ ఆర్థికాభివృద్ధిని సాధించాలని ప్రభుత్వం భావించితే అది నియంతృత్వ ప్రభుత్వంగా మారగలదన్నారు. అందుకు శ్రీ భూపేష్‌గుప్త ఆమోదించగలరుగాని తానుమాత్రం అంగీకరించలేనని శ్రీ కుంజ్రూ అన్నారు.

ప్రయివేటు వ్యక్తులు విదేశ పెట్టుబడులను తీసుకోవడంవలన తప్పేమీ లేదనికూడా శ్రీ కుంజ్రూ అన్నారు

శ్రీ యస్ యమ్ లింగం (కాంగ్రెస్-మద్రాసు) ప్రసంగిస్తూ స్వదేశంలో వనరులను సమీకరించుకోవడంపై ప్రభుత్వం కేంద్రీకరించాలని కోరారు

శ్రీ పి యస్ సబ్రూ (కాంగ్రెసు-యు. పి.) ఆర్థికమంత్రి అనుసరిస్తున్న విధానాన్ని బలపరచారు

శ్రీ పి. డి హిమత్‌సింగ్ (కాంగ్రెస్-బెంగాల్) విదేశ పెట్టుబడులవలన మన దేశ ఆర్థిక విధానం దెబ్బతినిపోగలదనే భయానికి ఆధారమే లేదన్నారు.

మొరార్జీ సమాధానం

చర్చలో ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తొలుత కల్పించుకొని మాట్లాడుతూ తాను అప్పులకోసం విదేశ పర్యటనకు వెళ్ళలేదని చెప్పారు లండనులో కామన్ వెల్త్ ఆర్థిక మంత్రులసమావేశానికి, వాషింగ్టన్‌లో ప్రపంచబ్యాంకు సమావేశానికి హాజరు కావడానికి మాత్రమే తాను వెళ్ళానన్నారు

ఎగుమతులను బాగా ప్రోత్సహించి డబ్బు సంపాదించాలన్న శ్రీ భూపేష్‌గుప్తతో తాను అంగీకరించగలనన్నారు అయితే ఎగుమతులమీద వచ్చే ఆదాయంపైనే ఆధారపడలేముగదా అని అన్నారు.

విదేశాలనుండి ఆర్థికసహాయాన్ని తీసుకోకుండా ఏబడుగు దేశమూ

(మిగతా 8 వ పేజీలో)

మహారాష్ట్ర అవతరణ ఏప్రిలు ఒకటో తేదీన

న్యూఢిల్లీ, డిసెంబరు 8

బొంబాయి ద్విభాషా రాష్ట్రి విభజన సమస్యను పరిశీలించడానికై రెండు నెలలక్రిందట నియమించబడిన కాంగ్రెసు ఉపసంఘం వారు తమ నివేదికను కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి సమర్పించారు. ఇంతటితో ఈ ఉపసంఘం రద్దయిపోయింది.

కొత్త రాష్ట్రాలు ఏప్రిల్ ఒకటవ తేదీకి ఏర్పడతాయని ఉపసంఘంలోని సభ్యులొకరు పత్రికిలవారితో చెప్పారు.

నూతన మహారాష్ట్రానికు బొంబాయి రాష్ట్రానికే పేరు వుంచుతారనికూడా ఆయనన్నారు

బొంబాయి విభజన సమస్యపై కాంగ్రెసు అధిష్ఠానవర్గంవారు త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తారు.

ఆస్ట్రేలియా, పాక్ క్రికెట్టు పోటీ

కరాచీ, డిసెంబరు 4

ఆస్ట్రేలియా జట్టుకూ, పాకిస్తాన్ జట్టుకూ నేడు కరాచీలో జరుగుతున్న క్రికెట్టు టెస్టు పోటీలో, పాకిస్తాన్ జట్టు మధ్యాహ్నం విరామ సమయానికి 1 వికెట్టు నష్టానికి 57 పరుగులు సాధించింది

భారతపాకిస్తాన్లమధ్య వర్తక ఒడంబడిక

కరాచీ, డిసెంబరు 8

ఒక్కొకరు 2 కోట్ల రూపాయల సరకులను ఎగుమతి చేసుకొనేందుకు వీలుగా భారత-పాకిస్తాన్ దేశాలు ఒక వర్తక ఒడంబడిక చేసుకొన్నాయి.

ఒడంబడికపై ఉభయదేశప్రతినిధులు నేడు సంతకాలు చేశారు

ఆఖరు క్షణంలో కొంత పేచీ వచ్చిందికాని, తరువాత, కొన్ని నిర్దిష్టమైన సరకులను ఒకరికొకరు ఎగుమతి చేసుకొనేందుకు ఉభయులు అంగీకరించారు.

మామూలుగా ఉభయ దేశాలమధ్య జరుగుతున్న వ్యాపారానికి సంబంధించిన ఒడంబడికే ఒకటి ఇదివరకేవున్నది. ఇదికాక, ఇప్పుడు చేసుకొన్న ఒప్పందం కొన్ని ప్రత్యేకమయిన సరకులకు సంబంధించినది.

ఉభయులూ కొంత ఉదారమయిన సమరస వైఖరి ప్రదర్శించినందువల్లనే ఈ ఒడంబడిక కుదిరిందని ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులూ తెలియజేశారు

భారతదేశం దిగుమతి చేసుకొన్న సరకుల్లో ముడిపత్తిని చేర్చడానికి పాకిస్తాన్ అంగీకరించినదనీ, దీనికి మారుగా భారతదేశం పాకిస్తాన్‌కు సిమెంటు, ఇంజనీరింగు సామగ్రి, బీడీలకు ఉపయోగించే తుమికాకును ఎగుమతి చేయడానికి ఒప్పుకొన్నదనీ తెలుస్తోంది.

ఇనికాక, పాకిస్తాన్ కోళ్ళు, కోడిగుడ్లు, భారతదేశం చర్మాలు ఎగుమతి చేస్తాయి. ఉభయ దేశాలకీ తాజాపళ్లు పరస్పరం ఎగుమతి చేస్తాయి.

హత్య విషయమై ఆచూకీతెలిపిన ఎడ్లు

ప్రొద్దుటూరు, డిసెంబరు 2

తన యజమాని హత్య విషయమై పోలీసులకు ఆచూకీ తెలిపిన ఒక ఎద్దు ఉదంతం ఇక్కడ బయటపడింది.

ఒక ఒంటెద్దుబండి నవంబరు 24వ తేదీరాత్రి స్థానికమార్కెట్ నుండి వెళ్ళింది ఆ బండి తిరిగి మరుసాటి ఉదయానికి బండివాడు లేకుండా తనంతట తానే బయలుదేరిన స్థలానికి వచ్చి ఆగింది బండిపై సెత్తుడు మరకలు బాగా వున్నాయి.

ఏజెంట్ భూరమైపై కుంఘటన జరిగిందని అనుమానించి ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. రామారావు, సబ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు యస్ శ్రీనివాసరెడ్డి, యస్ యస్. గోపాలరావుగార్లు హాయకత్వాన ఒక పోలీసుదళం బండి వచ్చిన దారినే వెళ్లింది. కడలాపురం తాలూకా తిప్పలూరు సమీపంలో బండి యజమాని నాగన్న శవం కనపడింది. అతని శరీరంపై 80 కత్తిదెబ్బలున్నాయి.

హత్యిగావింపబడిన నాగన్న 70 రూపాయల సొమ్ముతో చల్లపల్లి గ్రామానికి బయలుదేరినట్లు తెలుస్తోంది

ఈ హత్య విషయమై పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటివరకూ ఎవ్వరినీ అరెస్టు చేయలేదు

పాత విలువలపై విరక్తే విద్యార్థుల్లో అలజడికి మూలం

పండిట్ నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఇటీవలి కాలంలో భారత విద్యార్థి లోకంలో ప్రత్యేకంగా విశ్వవిద్యాలయ విద్యార్థులలో పెచ్చు పెరిగిపోతున్న క్రమశిక్షణారాహిత్యానికి, ఇతర కారణాలతోబాటు విద్య లేని వారి బిడ్డలు - ఒక క్రొత్తతరం విద్యార్థులు-విద్యాలయాలలో చేరటం కూడా కారణమని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో చెప్పారు

"విద్యార్థులలోని క్రమశిక్షణారాహిత్యం ప్రపంచ వ్యాపితంగా కానవస్తున్న పరిణామం, దానికి హేతువులు విద్యార్థుల ఆలోచనలలోను, మనఃప్రవృత్తులలోను పొడసూపుతున్న అలజడి సంతోషనాలే వీని మూలంగానే పరంపరాగతంగా వస్తున్న ప్రమాణాలను, విలువలను వారు పూర్తిగా త్యజిస్తున్నారు. అతి త్వరగా విద్యావ్యాప్తి జరుగుతున్నందువలన విద్యాలయాలు క్రిక్కిరిసి పోతున్నాయి. దీని మూలంగా విద్యాప్రమాణాలు కూడ పడిపోతున్నాయి ఆర్థిక పరిస్థితులుకూడా కొంతవరకు ఇందుకు కారణం.

కొన్ని సందర్భాలలో ఈ కాలేజీలు పట్టభద్రులను తయారుచేసే కర్మాగారాలను గుర్తుకు తెస్తున్నాయి విద్య గరపటంలో కొన్ని ప్రధానలక్ష్యాలే మరుగుపడుతున్నాయి" అని నెహ్రూ అన్నారు

శ్రీ నెహ్రూ యింకా యిలా అన్నారు.

"ఒక క్రొత్తరకం విద్యార్థులు వృద్ధిలోనికి వస్తున్నారు ఈ విద్యార్థుల తల్లిదండ్రులు ఎప్పుడూ పాఠశాలలకు వెళ్ళలేదు. అలాంటివారి సంతానం కూడా నేడు విద్యాలయాలకు రావటం చాల సంతోషించవలసిన విషయం. వీరి సంఖ్య యింకా వృద్ధిపొందాలి. అయితే వీటి ప్రభావంకలవ విద్యార్థులలో కొంత చాంచల్యం, విరుద్ధ ప్రవృత్తి కల్గుతున్నాయి దానిఫలితమే రైళ్ళలో గొలుసులు లాగటం, ఉచితంగా బడలకపోతే సినీమాలలో అల్లరి చెయ్యడం మొదలగునవి"

ఢిల్లీలో విద్యార్థులు రైళ్ళలోని గొలుసు లాగడానికి కారణాలు కొంత సమంజసంగానే కనిపిస్తున్నాయని ఒక విలేఖరి అంటే, తానుకూడా అలాగే భావించి రైల్వే అధికారులు దర్యాప్తు చేశానని, రైల్వే మార్గం మరమ్మత్తులో వుంది కాబట్టి ఒండు, మూడు నెలలుదాకా అదనపు రైళ్లు నడపడం సాధ్యంకాదని నెహ్రూ అన్నారు

రైళ్లల్లో మరుగుదొడ్లు తెరవడానికి కూడా గొలుసులు లాగుతున్నారని మరొక విలేఖరి అంటే యిలాంటి సందర్భాలు ఒక పరిమితిలో జరుగుతున్నప్పుడు విద్యార్థుల చిలిపి చేష్టలు, సరదాలు అట్టే పట్టించుకోతగినవి కావని అయితే అవి శృతిమించి రాగానపడితే, ప్రజాసామాన్యానికి కంటకంక్రింద తయారౌతాయని నెహ్రూ అన్నారు.

పెళ్లిసమయంలో ఒక్కరూక కానుకయిచ్చినాఅదికట్నమే

లోక్‌సభలో వరకట్న నిషేధ బిల్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

వరకట్నాల బిల్లుపై ఉభయ సభల సంయుక్త సంఘ నివేదిక నూచించిన మార్పులను లోక్‌సభలో న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. యం. హజ్‌నవిస్ వివరిస్తూ వివాహ సమయంలో ఒక్క రూపాయి విలువచేసే కానుకను యిచ్చినా, అది వరకట్నమే రమక్రిందనే భావింపబడి, శిక్షింపబడాలని సంయుక్త సంఘం సిఫార్సు చేసిందన్నారు ఇంతకుముందు బిల్లులో రెండువేల రూపాయల లోపు విలువగల కానుకలు గాని, బహుమతులుగాని వివాహ సమయంలో యిస్తే దానిని కట్నంక్రింద భావించనవసరం లేదని ఉంది ఇప్పుడు యీ క్లాజు పూర్తిగా తొలగింపబడింది.

ఇదివరకు బిల్లులో వరకట్ను నిషేధం బిల్లుక్రింద నేరం చేసినవారికి జైలుశిక్షగాని, జరిమానాగాని వేయబడాలనివుంది. ఇప్పుడు సంయుక్త సంఘ సూచన ప్రకారం జరిమానా, జైలుశిక్ష రెండూ విధించవచ్చు.

ప్రదానం సమయంలో యిచ్చే బహుమతులు, కానుకలను కూడా వరకట్నం క్రిందనే జరుగుతవలెనా అన్న శ్రీ యస్ సి. నాథ్‌వాణిగారి ప్రశ్నకి సమాధానం చెబుతూ, ఉపమంత్రి తాను వ్యక్తిగతంగా ప్రదానం సమయంలో యియ్యబడే కానుకలు గూడా వరకట్నం క్రిందనే పరిగణింపబడతాయని అనుకుంటున్నానని అన్నారు.

నేడు ఈ బిల్లుపై ఒక్క సభ్యుడే ప్రసంగించారు ఆయన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి సి యస్. మీనన్ వరకట్నాల నిషేధ బిల్లును హర్షిస్తూ ఈ బిల్లును అమలు చెయ్యటంలో కేంద్ర ప్రభుత్వం ఎంతవరకు కృతకృత్యమౌతుందో చూడవలసివుందని ఆయన అన్నారు కొన్నికులాలలోని వారసత్వ హక్కుల విషయంలో ప్రధానమైన మార్పులు ఈ బిల్లుతోపాటు తీసుకురాకపోతే, చాలా చిక్కులు ఏర్పడుతాయన్నారు. వరకట్న నిషేధం బిల్లు క్రింద నేరాలు, ఒకరు ఖర్చుదు చేయవసరం లేకుండేదానే, పోలీసులు వారంతటవారే చర్య తీసుకోడానికి వీలు కల్పించాలని కోరారు.

శ్రీ సంజీవరెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షపదవికి ఎన్నిక

న్యూఢిల్లీ, డిసెంబరు 4

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ఏకగ్రీవంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నిక అయినట్టు యిక్కడ ప్రకటించబడినది.

శ్రీమతి ఇందిరాగాంధి, సేట్ గోవిందదాస్, శ్రీ ఎమ్ ఎస్ చౌదరి, శ్రీ కె హనుమంతయ్యగార్లు పోటీనుండి విరమించుకున్నారు బెంగుళూరులో జరుగబోయే, కాంగ్రెస్ మహాసభకి సంజీవరెడ్డిగారు అధ్యక్షత వహిస్తారు

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యోగుల విజయం

హైద్రాబాదు, డిసెంబరు 4

ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఉద్యోగులకు రు 6 లు కరువుభత్యం చెల్లించడానికి అంగీకరించినందువల్ల యూనియన్ కార్యదర్శి యూనివర్సిటీ ఆవరణలో సాగిస్తున్న నిరాహారదీక్ష నేడు విరమించారు.

విదేశీయులకు అనుమతి పత్రాలు

కామన్‌వెల్తుదేశాల పౌరులకు మాత్రం అవసరం లేదట

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఈ దేశంలో వుండటానికి అనుమతి పత్రాలులేని విదేశీయులంతా 1960 జనవరి 15 వ తేదీలోపల అనుమతి పత్రాలను ప్రభుత్వాన్నుండి పొందాలని తెలుపుతూ నేడొక ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

అయితే ఈ ప్రకటన కామన్‌వెల్తు దేశాలకు చెందిన పౌరులకూ, దౌత్య ప్రతినిధులకూ, విదేశాలవాణిజ్య తదితర ప్రతినిధులకూ, వారి కుటుంబాల సభ్యులకు వర్తించదని ఆ ప్రకటనలో వుంది

1948 ఆగస్టు 12 వ తేదీకి ముందు నుండి మన దేశంలో వుంటున్న విదేశీయులకు కూడా యిది వర్తిస్తుంది.

ఆల్జీరియా సమస్యపై డిగోల్ ప్రతిపాదనలు

సోవియట్ వైఖరి

విరాసు, డిసెంబరు 8

ఉభయుల ప్రయోజనాలను గుర్తించి ఫ్రెంచి ప్రభుత్వం నిర్దిష్టమయిన చర్యలు తీసుకొంటే, ఆల్జీరియా సమస్యపై ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలు సమస్యా పరిష్కారంలో "ప్రధాన పాత్ర వహించగలవ"ని సోవియట్ ప్రధాని నేడు విరాసు రాజకీయ కమిటీలో ప్రసంగిస్తూ చెప్పారు.

21 ఆసియా ఆఫ్రికాదేశాలు కలిసి ఆల్జీరియాపై ప్రతిపాదించిన తీర్మానంపై సోవియట్ వైఖరిఏమిటో సోవియట్ ప్రతినిధి సొబోలోవ్ ప్రసంగంలో స్పష్టంకాలేదు

అమెరికా, బ్రిటన్‌దేశాలు రెండు ఆల్జీరియాపై తీర్మానమేదీ విరాసు ఆమోదింపకూడదని వాదించాయి.

ఫ్రాన్స్ ప్రతినిధి ఈ సమస్యపై చర్చ జరుపుతున్న విరాసు సమావేశాన్ని బహిష్కరిస్తున్నాడు.

సొబోలోవ్ తన ప్రసంగంలో ఇలా అన్నారు.

"ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ ఆల్జీరియా స్వయంనిర్ణయ హక్కును గుర్తిస్తూ సెప్టెంబరు 16 న చేసిన ప్రతిపాదన మొట్టమొదటిసారిగా ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావడానికి దారి సుగమంచేస్తున్నది ఇప్పుడు ఈ సమస్య తక్షణ పరిష్కారానికి అవకాశాలున్నవి కాబట్టి దీని శాంతియుత పరిష్కారానికి విరాసు కూడా అన్నివిధాలా తోడ్పడడం దాని ధర్మం"

ఫ్రాన్స్‌లో ఆనకట్టతెగి 300 మంది మరణం

ఫ్రీజూస్, రివీరా, డిసెంబరు 3

ఇక్కడికి దగ్గరలోగల ఒక ఆనకట్ట తెగి, రివిజ్వాయరులోని నీరు పరిసర ప్రాంతాలను ముంచెత్తిన ఫలితంగా 3 వందలమందికి పైగా చనిపోయారు. వందలాది ఇళ్ళు నామరూపాలు లేకుండా పోయాయి.

15 అడుగుల ఎత్తున పరవళ్ళు తొక్కుతూ మహోధృతంగా వచ్చిన జలప్రవాహం, చుట్టూగల ఇళ్ళను, ఫ్రెంచినావికాదళ విమానాశ్రయాన్ని నేలమట్టంచేసింది

నావికా కేంద్రంపక్క కాపురమున్న 8 కుటుంబాల జాడ తెలియరావడంలేదు. పహరాయిస్తున్న నావికులు ప్రమాదాన్ని గూర్చి హెచ్చరిక చేసిన మరుక్షణంలోనే వరదలో కొట్టుకొనిపోయారు వరదమండి అదృష్టవశాత్తు బ్రతికి బయటపడిన ఒక నావికోద్యోగి "నీటిలో స్త్రీలూ, పురుషులు ఇటూ అటూ కొట్టుకొనిపోతూ ఉండడం నాకళ్ళారా చూచాను" అని అన్నారు.

ఆనకట్టపై అజమాయిషీచేసే ఉద్యోగి, తాను ఆనకట్ట వరదతలుపులను తెరచిన మూడుగంటలకే, ఏడో పరుగులుతున్న బ్రహ్మాండమైనశబ్దం విన్నానని, మరుక్షణంలోనే ఆనకట్ట కూలిపోయిందనీ అన్నారు.

2 వందల అడుగుల ఎత్తున్న ఈ ఆనకట్టలో ఒక్కరాయికూడా మిగలకుండా పూర్తిగా వరదలో కొట్టుకుపోయింది

ఫ్రాన్సు చరిత్రలో ఇంతటి తీవ్రమైన ప్రమాదం ఇటీవల జరిగినదిలేదు.

ఈ రిజర్వాయరు కేరాన్ అనే నదిపై నిర్మించబడింది

వరదకాకిడికి జరిగిన నష్టంకాళ్ళ, మరుసటిరోజు మధ్యాహ్నం మళ్ళీ నదీప్రవాహంపెల్లుబికి సముద్రంగట్టున ఉన్న ఫ్రెజూస్ పట్టణంలోనికి తోసుకొని వచ్చింది. వెంటనే అగ్నిమాపక దళంవారు పోలీసులు, సైనికదళాలు, ప్రజలను రక్షించడానికై హుటాహుటిగా బయలుదేరి వెళ్ళారు.

ఇప్పటికి 165 శవాలు బయటపడ్డాయి. చుట్టూగల ఆసుపత్రులన్నీ ప్రమాదంలో గాయపడ్డవారితో నిండిపోయాయి. నిర్జనమైన ఇళ్ళలో లూటీలు జరుగకుండా వీటిని పోలీసులు రక్షిస్తున్నారు.

బ్రెజిల్‌లోని విమానికులు కొందరు తిరుగుబాటు చేశారని వార్త

నేడే చూడండి

అతి నూతనమైన, ఆధునిక పద్ధతులతో నిర్మించబడిన

రాజమండ్రి - వీరభద్ర పిక్చర్ ప్యాలెస్.

మరియు

అతి ప్రజారంజకమైన ప్రదర్శనాలం

వైజాగ్ - లీలామహల్ వారి ద్వితీయ సమర్పణ

నేటినుండి

Adarshalok presents

విజయవాడ వినోదా పిక్చర్ ప్యాలెస్‌లో

తీర్థయాత్ర నిర్మించిన 'ఆదర్శ లోక్' వారి

'ఫ్యాషన్ బుల్ వైఫ్' (షోకిల్లా భార్య)

జయామాల, దైసీ ఇరానీ, రాకేశన్, అనూప్‌కుమార్, అని

2-12-59 నుండి కాకినాడ ప్యాలెస్ టాకీస్‌లో ప్రదర్శింపబడుతుంది

త్వరలో, శ్యామల - రాజమండ్రి, శేషమహల్ - గుంటూరు

—పూర్ణ రిలీజ్

విశాలాంధ్ర

శనివారం 5-12-1959

వికారి నామ సంవత్సర
మార్గశిర శుద్ధ
షష్టి రా 2-23
శ్రవణం మ 12-24

విద్యార్థులు: క్రమశిక్షణ

విద్యార్థి లోకంలో ఇటీవల అలజడి క్రమశిక్షణా రాహిత్యం హెచ్చుగా వ్యక్తమౌతున్నమాట వాస్తవం. ఇందుకుగల కారణాలను సానుభూతితో పరిశీలించటానికి బదులు కఠినమైన వైఖరి అవలంబించాలనే ధోరణి విద్యాధికారులలోనూ హెచ్చుతున్నది. ఇది శోచనీయం.

ఒక యం. ఎ. విద్యార్థిని కళాశాలలో చేర్చుకోవాలని విద్యార్థులు ప్రదర్శన చేసినందుకు నిరసనగా అలహాబాద్ విశ్వ విద్యాలయాధికారులు డిశెంబరు 19 న జరగవలసిన పట్ట ప్రదానోత్సవాన్ని రద్దుచేశారు. అధ్యాపకులందరూ రాజీనామా ఇవ్వాలని అధ్యాపకుల సంఘం తీర్మానించింది. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు కూడా రాజీనామా ఇచ్చినట్లు తెలుస్తున్నది. ఇది చాలా తీవ్రచర్య.

కొంతమంది విద్యార్థుల ప్రవర్తన అవమానకరంగా ఉన్నదని అధ్యాపకులు భావిస్తే అందుకు తాను క్షమాపణ ఇస్తున్నానని విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘ కార్యదర్శి ప్రకటించారు. కొందరు విద్యార్థుల ప్రవర్తనకు కినిసి, మొత్తం విద్యార్థులకు, సంస్థకు, నష్టం కలిగించే చర్యకు పూనుకోవద్దని విజ్ఞప్తిచేశారు.

విద్యార్థులలో వ్యక్తమౌతున్న అలజడిపట్ల సక్రమమైన వైఖరి లేని ఫలితంగా, నేడు దేశంలోని పెక్కు కళాశాలల్లోను, విశ్వ విద్యాలయాలలోను ఇలాంటి విషమ పరిస్థితులు తరచుకలుగుతున్నాయి. అప్పటికేదో విధంగా ఆ సమస్యలు పరిష్కారమైనా, అధ్యాపకులకు, విద్యార్థులకు మధ్య అగాధం పెరుగుతూనే ఉంది.

ఇది వాంఛనీయం కాదు.

పరిస్థితుల కనుగుణంగా మన విద్యా విధానంలో మార్పులు రాకపోవటం, చేసిన మార్పులు కూడా విద్యార్థులకు నష్టకరంగా ఉండటం, విద్యార్థులలో నేడు ప్రదర్శితమౌతున్న అలజడికి మూలకారణాలు.

స్వాతంత్ర్య సంపాదనానంతరం దేశంలో విద్యోపార్జనకై ముందుకు వస్తున్న విద్యార్థుల సంఖ్య ఎన్నోరెట్లు పెరిగింది. వీరికి సరిపడ కళాశాలలను, హైస్కూళ్ళను ఏర్పరచటంలో ప్రభుత్వం విఫలమౌతున్నది. క్రిక్కిరిసి ఉన్న క్లాసులలో, విద్యార్థులపట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధవహించటానికి వీలులేని పరిస్థితులలో నేటి చదువులు సాగుతున్నాయి.

ఇంతకంటె ప్రబలమైన కారణం మరొకటి ఉంది. విద్యా విధానంలోను, పాఠ్యాంశాల నిర్ణయంలోను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న మార్పులు విద్యార్థులకు ఇబ్బంది కలిగిస్తున్నవి. ఈ మార్పుల ఫలితంగా ప్రతి ఏటా పరీక్షలలో నూటికి 60,70 వంతులమంది విద్యార్థులు తప్పుతున్నారు. అరకుకతమదేమో బాధ్యత లేదనే ధోరణిని అధికారులు ప్రదర్శిస్తున్నారు.

ప్రభుత్వం, విద్యా విధాన నిర్ణయాధికారులు ఇలాంటి నిరంకుశ మనస్తత్వాన్ని ప్రదర్శిస్తున్న ఫలితంగా, విద్యార్థులలో అధ్యాపకులపట్ల, అధికారులపట్ల పరీక్షావిధానంపట్ల-వైముఖ్యం కలుగుతున్నది. ఇది అనేకమైన దుష్ఫలితాలకుతోవ తీస్తున్నది.

విద్యార్థులు భావి పౌరులు. వారిని సక్రమంగా తీర్చిదిద్దవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వారి సమస్యలను, కాలానుగుణంగా మారుతున్న వారి అభిరుచులను, సానుభూతితో పరిశీలించే దృష్టి అధికారులలో కలగాలి.

అలాకాక, కేవలం బెదిరింపుల ద్వారా కఠిన చర్యల ద్వారా క్రమ శిక్షణను కాపాడాలని ప్రయత్నించటం తాత్కాలిక ఫలితాల నిచ్చినప్పటికి, నేటి విద్యా విధానంలో ఏర్పడిన ప్రధాన వైరుధ్యాన్ని పరిష్కరించలేదు.

ఈ విషయమై ప్రధాని నెహ్రూ తన పత్రికా గోష్ఠిలో వెలిబుచ్చిన భావాలు సమంజసమైనవి. పాత విలువల స్థానే, విద్యార్థులలో కొత్త విలువలు ప్రమాణాలు ఏర్పడుతున్నాయని, వాటిని సానుభూతితో అర్థం చేసుకోవాలని నెహ్రూ తెలియజేశారు. అయితే ఈ ధోరణి విద్యకు సంబంధించిన నేటి ప్రభుత్వ విధానాలలో గాని, అధికారవర్గాల ప్రవర్తనలోగాని మృగ్యం.

విద్య ముగిసిన తర్వాత తప్పనిసరిగా ఉద్యోగం దొరుకుతుందనే నమ్మకం, తమ సమస్యలను ప్రభుత్వం సానుభూతితో పరిష్కరిస్తుందనే విశ్వాసం లేని ఫలితంగా విద్యార్థి లోకంలో కొంత నిస్పృహ వ్యాపించి, అరాచక ధోరణులను కలిగిస్తున్నది. ఇదిచాలా విచారకరం.

విద్యార్థులను క్రమశిక్షణగల పౌరులనుగా తయారు చేయవలసిన బాధ్యతను గుర్తించి, అందుకనుగుణమైన విధానాలను, సానుభూతి పూర్వకమైన వైఖరిని, ప్రభుత్వం, అధికారులు అవలంబించాలి. విద్యార్థులు సైతం, పరిస్థితులకు లొంగిపోయే తత్వాన్ని అధిగమించి, లక్ష్యశుద్ధితో, స్వయం కృషితో, క్రమశిక్షణతో తమ భవిష్యత్తును తామే రూపొందించుకోవాలి. ఇట్టి సమూలమైన మార్పులు వచ్చినప్పుడే నేడు విద్యార్థిలోకంలో వ్యక్తమౌతున్న అలజడి తొలగిపోయి, యువతరం వారి ఉత్సాహ శక్తి సక్రమమైన పద్ధతిలో రూపొందగలదు.

ఇండోనేషియాకు బర్మా బియ్యం
ఐదేండ్ల ఒప్పందానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, డిసెంబరు 3

బర్మాకు కొన్ని సరకులను ఎగుమతిచేసి, ఆ దేశాన్నుండి బియ్యం దిగుమతి చేసుకొనేందుకు భారతదేశం త్వరలోనే ఒక అయిదేండ్ల ఒడంబడిక చేసుకొనబోతున్నది ఈ విషయాన్ని నేడు లోక్‌సభలో ఆహార శాఖా మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ తెలియజేశారు.

అంతకు ముందు ఒక ప్రశ్నకు డిప్యూటీమంత్రి శ్రీ ఎ. ఎం థామస్ ఒకటిన్నర లక్షల టన్నుల బియ్యాన్ని బర్మానుండి తెప్పించుకోవటానికి జరిగిన ఒడంబడిక వివరాలను తెలిపారు

సామ్రాజ్యవాదకూటమికన్నా సోషలిస్టుశిబిరం బలాధిక్యత

కృశ్చేవ్ ప్రసంగం

బుడాపెస్టు, డిసెంబరు 2

"సామ్రాజ్యవాదుల బలంకన్నా సోషలిస్టు శిబిరం బలం ఎక్కువగా ఉంది. సోషలిస్టు దేశాల రాకెట్లు చంద్రలోకం వెళ్ళాయి. సామ్రాజ్యవాదుల రాకెట్లు సముద్రంలో పడిపోయాయి"అని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ప్రకటించారు.

నేడు సోషలిస్టు శిబిరానికి బయటనుండి సామ్రాజ్యవాదశక్తులకలన ప్రమాదం లేదని కూడ ఆయన చెప్పారు.

హంగరీలో గాంజ్ మావద్ ఇంజనీరింగుకర్మాగారానికు చెందిన పదవేలమంది కార్మికుల సమావేశంలోకృశ్చేవ్ ఇంకా ఈ విధంగా ప్రసంగించారు

అంతర్జాతీయ ఉద్రిక్తతసడలింపుకూ, ప్రచ్ఛన్న యుద్ధవాతావరణం తగ్గుదలకూ సామ్రాజ్యవాదులేమీ కారణం కాదు. సోషలిస్టు శక్తులే దానికి కారణం అట్టి చక్కటి వాతావరణాన్ని మరింత అభివృద్ధిపరచేమార్గాన్ని సోషలిస్టు శక్తులమైన మనం కొనసాగిద్దాం

మన దేశాల్లో అంతరంగిక పరిస్థితులు బాగుంటే, అంతర్జాతీయ పరిస్థితి బాగుంటుంది. మన దేశాల అంతరంగిక పరిస్థితి మన కార్యక్రమ విధానంపై ఆధారపడి ఉంటుంది

హంగరీలో 56 నాటి సంఘటనలు

హంగరీప్రజలకు సోవియట్ సహాయపడక పోయినట్లయితే, మన చరిత్ర నెన్నడూ ఎదుర్కొనలేక పోయేవారం. సోషలిజం పదంలో హంగరీ ప్రజలతో ఐక్యతతో సోవియట్ ప్రజలు నడవడానికి సంతోషంగా ఉంది

హంగరీలో ప్రతీఘాత విప్లవం జరుగుతున్నప్పుడు, హంగరీ సోషలిస్టు శిబిరంనుండి విడిపోతుందని సామ్రాజ్యవాదశక్తులకు నోరూరింది సోషలిస్టు శిబిరంనుండి ఒకదానితర్వాత మరొకదాన్ని వేరుచేయగలమని సామ్రాజ్యవాదులు భావించారు

ప్రజల ఉత్తమోత్తరు పుత్రులు ఉరితీయబడుతూన్నప్పుడూ, అమితబాధలకు గురిఅవుతూన్నపుడు, హంగరీలో సోవియట్ సేనలుండికూడా సోవియట్ యూనియన్ సహాయం చేయకుండా ఎలా ఉండకలుగుతుంది? ఆవు సరసమయంలో సోషలిస్టు మిత్రులకు సోవియట్ యూనియన్ సహాయం చెయ్యకుండా ఎలా ఉండగల్గుతుంది?

సోవియట్ సప్తవర్ష ప్రణాళికీయం సాధింపబడుతుంది సోవియట్ దేశం సాధించిన విజయాలకు మేం సంతృప్తి చెందాము మా కార్మికులే కార్యక్రమాన్ని ఒక లక్ష్యంతో కొనసాగిస్తున్నారని మాకు తెలుసు.

మీ (హంగరీ) ఆర్థిక రంగంకూడా అనుకూలంగానే అభివృద్ధి చెందుతోంది వ్యవసాయం సహకారంలోనూ, పారిశ్రామికోత్పత్తిలోనూ అభివృద్ధి కన్పిస్తోంది ఎంతబాగా పని చేస్తే అంతత్వరలో జీవన ప్రమాణం పెరుగుదల సాధించబడుతుంది

సోషలిస్టు శిబిర దేశాల్లో ఆర్థికాభివృద్ధి తరుదేశాల్లోకన్నా త్వరితగతిని జరుగుతూన్నట్లుగా పెట్టుబడిదారీ దేశాల్లో అనుకుంటున్నారు. వారికిది భయం కల్గిస్తుంది. ఎందువల్లనంటే, కార్మికులే గనుక ఉత్పత్తిని స్వాధీనం చేసుకున్నట్లయితే, వారు పెట్టుబడిదారులకన్నా మంచి సరకులు నుత్పత్తి చేయగలరన్న సంగతి పెట్టుబడిదారులకు తెలుసు.

చక్కటి ఆర్థిక వ్యవస్థను ఏర్పరచగల్గింది పెట్టుబడిదారీ పద్ధతి మాత్రమేనని సామ్రాజ్యవాదులూ, పెట్టుబడిదారులూ చెబుతారు కార్మికులకు ప్రధానంగా కిదలించేది ధనదాహమేనని పెట్టుబడిదారులంటారు కాని సోషలిస్టు దేశాల్లో కార్మికులు ఒక లక్ష్య ప్రయోజనంతో పనిచేస్తున్న సంగతి మనకు తెలుసు. పెట్టుబడిదారీ ప్రపంచం స్వేచ్ఛా ప్రపంచమని పెట్టుబడిదారుల ఉద్దేశ్యం పెట్టుబడిదారీ పద్ధతుల్లో, పెట్టుబడిదారులు కార్మికులను స్వేచ్ఛగా దోపిడీచేసుకోవడం న్యాయం.

మన అభివృద్ధికి కావలసినవి మనకున్నాయి మనకు భూమీ, భౌతిక వనరులూ, అన్నిటికీమించి విజయసాధనకు మనోదీక్షా ఉన్నాయి సంవత్సర సంవత్సరానికీ మన ఆర్థికస్థితి అభివృద్ధి చెందుతోంది దాంతోపాటుగా సోవియట్ యూనియన్‌లో జీవన ప్రమాణం పెంపొందుతోంది.

ఇతర కమ్యూనిస్టుదేశాల గురించి ప్రస్తావిస్తూ కృశ్చేవ్ ఇలా అన్నారు

మనం మార్క్సిస్టులం. మనమందిరం ఐక్యతగా ఉండాలని మనకు తెలుసు వచ్చే సంవత్సరం సోవియట్ యూనియన్‌లో 7 గంటల పనికాలం ప్రవేశపెట్టబడుతుంది 1964 వ సంవత్సరంలో 6 గంటల పనికాలం ప్రవేశపెట్టబడుతుంది

మన ఉత్తమస్నేహితుడు 'జానోస్ కాదర్ వచ్చిన్నాగాకి' అని కృశ్చేవ్ హృదయాలమధ్య తన ప్రసంగం ముగించారు.

తరువాత తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి ఉల్బ్రిక్ట్ ప్రసంగిస్తూ, సోవియట్ శాంతివిధాన ప్రాముఖ్యతను వివరించారు

"హిందూ" పత్రికకు స్వతంత్రపార్టీ ఆర్థిక సాయం
ప్రధానమంత్రి పత్రికా గోష్ఠిలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 3

దక్షిణ భారతంలోవున్న అతి ముఖ్యమైన ఒక దిన పత్రికకు స్వతంత్ర పార్టీవారు ఆర్థిక సహాయం చేస్తున్నారంటూ ప్రధానమంత్రి కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలో అన్నారని పత్రికల్లోవచ్చిన వార్తను వివరించాలని నేడు పత్రికాగోష్ఠిలో విలేఖరులు శ్రీ నెహ్రూను కోరారు.

పార్టీ సమావేశంలో ఈ విషయమై తాను కొన్ని మాటలన్న మాట నిజమే నంటూ ప్రధాని నెహ్రూఇలా చెప్పారు

"స్వతంత్రపార్టీకి చెందిన ముఖ్యులు దక్షిణాదిన గల ఒక ముఖ్య దిన పత్రికకు చాలా ఆర్థిక సహాయం చేస్తున్నట్టు మాకు సమాచారం తెలసింది."

దానిపై "హిందూ" పత్రిక విలేఖరి యిలా అన్నాడు

ప్రధానమంత్రి చెప్పినది సరియైనది కాదు ఇంతకు ముందు ప్రుంబేటు లిమిటెడ్‌గా వున్న కంపెనీని యిప్పుడు పబ్లిక్ లిమిటెడ్‌గా మారుస్తున్నారు ఈ సందర్భంలో సెంట్రల్ బ్యాంకు డిబెంచర్లను జారీచేస్తున్నది అందువలన ఎవరో కొంతమంది వ్యక్తులు ఈ కంపెనీలోకి కొత్తగా ప్రవేశించుతున్నారన్న సమస్య లేనేలేదు అధీగాక భారత ప్రభుత్వం అందుకు అవసరమైన అనుమతి యింకా ఇవ్వవలసివుంది.

శ్రీ నెహ్రూ ఇవన్నీ ఒకరకమైన అస్పష్టమైన ప్రకటనలు. వివరాల్లోకి వెళ్లాలంటే వ్యక్తులుచేప్పను చెప్పవలసి వుంటుంది. సరియైన సమాచారం నాకు అందేపక్షంలో నాకు యింతకుముందు కలిగిన అభిప్రాయాన్ని మార్చుకోవడానికి నేను సిద్ధమే.

హిందూవిలేఖరి వ్యక్తిగత పత్రికలను గురించి చర్చించడం సబబుకాదు

శ్రీ నెహ్రూ. మీతో నేను పూర్తిగా ఏకీభవిస్తాను.

రాజ్యాంగ సవరణ బిల్లుపై వోటింగ్
ఢిల్లీలోనేవుండి గైరుహాజరైన కాంగ్రెసు సభ్యులు

న్యూఢిల్లీ, డిసెంబరు 3

హరిజనులకు గిరిజనులకు పార్లమెంటులోనూ, రాష్ట్రశాసనసభల్లోనూ సీట్లు కేటాయింపును మరొక పదేండ్లవరకూ పొడిగించడానికి ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో గత సోమవారం నాడు వోటింగ్‌కు వచ్చినప్పుడు కాంగ్రెసు పార్టీకి చెందిన 20 మంది సభ్యులు ఆరోజు ఢిల్లీలో వుండికూడా సభకురాలేదని కాంగ్రెసుపార్లమెంటరీ పార్టీవారు జరిపిన దర్యాప్తులో బట్టి యిప్పుడు బయటపడింది

వోటింగ్‌ను స్పీకర్ మరునాటికి వాయిదావేశారు.

డిసెంబరు ఒకటవ తేదీన వోటింగ్ తీసుకొన్నప్పుడు ఆంగ్లో - ఇండియన్ సభ్యుల సంఖ్యను పరిమితం చేస్తున్న క్లాజుకు అవసరమైన మెజారిటీ ఓట్లకు అయిదు ఓట్లు తక్కువైనందున వోడిపోయింది. ఈసభ్యులు పునియం సభకువచ్చి రిజిష్టరుపై సంతకాలు పెట్టినవారే. ఇలా సభ్యులు గైరుహాజరు కావడంపట్ల పార్టీ నాయకుడు శ్రీ నెహ్రూ తీవ్ర సమస్యగా పరిగణించి నందువలన పార్టీ విప్ శ్రీ సత్యనారాయణసిన్హా ఈదర్యాప్తు జరిపించారు

తప్పనిసరిగా సభకు హాజరుకావాలని విప్జారీ చేసినప్పటికీ ఈసభ్యులు గైరుహాజరయ్యారు. వీరిపై క్రమశిక్షణచర్యను తీసుకొంటారని భావించబడుతోంది

లోక్‌సభలో 371 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులున్నారు. వారిలో 262 మంది ఈ విల్లుపై చర్చ జరిగినప్పుడు ఢిల్లీలో వున్నారు

చైనాపై ఏదోఒక ప్రకటన చేయించడానికి ప్రయత్నాలు
లోక్‌సభ సభ్యులకు స్పీకర్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 3

తాను నిరాకరించిన వాయిదా తీర్మానాలకు సంబంధించిన విషయాలను సభలో ప్రస్తావనకు తీసుకొనిరావడానికి పట్టుబట్టే సభ్యులపై శిక్షణాచర్యను తీసుకొంటానని స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు లోక్‌సభసభ్యులకు హెచ్చరిక చేశారు.

అదేపనిగా అలా పట్టుబట్టినసభ్యుణ్ణి ఒక వారం రోజులపాటు సభనుండి బహిష్కరించగలనని ఆయనన్నారు.

లడక్ సంఘర్షణలో పట్టుబడిన భారతీయ భైదీలను బాధలుపెట్టారన్న భారత ప్రభుత్వ ప్రకటన సత్యంకాదని చైనా ప్రభుత్వం తెలిపిన విషయమై వివరాలు కావాలని ప్రజాసోషలిస్టు సభ్యుడు శ్రీ హేమబారువా అదేపనిగా పట్టుబట్టారు. అంతకుముందు ఆ సరుసస్యపైనే ఆయన ఒక వాయిదాతీర్మానాన్ని ప్రతిపాదించగా, దానిని చర్చకు తీసుకోడానికి స్పీకర్ నిరాకరించారు

తనవద్దనుండి కేవలం కొన్ని ప్రకటనలను తెప్పించాలనే భావంతోనే వాయిదాతీర్మానాలను సభ్యులు ప్రతిపాదించడంపట్ల ప్రధాని నెహ్రూ తన ఆందోళనను వెలిబుచ్చారు. "మరీ చిన్న విషయాలపై వాయిదా తీర్మానాలను తెస్తున్నారు, నేడు లేబడినది మరీ అల్పమైనది. నాకు సంబంధించినంతవరకూ ఏమైనా ముఖ్యమైన పరిణామాలు సంభవిస్తే వాటిని తప్పక సభవారికి ఎరుకపరుస్తాను. అందువలన మాట మాటికి ఈరకంగా చిల్లర విషయాలన్నింటిపైనా వాయిదా తీర్మానాలను తెచ్చే విషయమై స్పీకర్ సభవారికి ఏదైనా సలహా యివ్వడం అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు

ఈ సూచనను ఆధారం చేసుకునే స్పీకర్ పైవిధంగా సభ్యులకు హెచ్చరిక చేశారు.

ఆదిలోనే హంసపాదు
అరబ్ రిపబ్లిక్-బ్రిటిష్ సంబంధాల్లో విభేదాలు

కైరో, డిసెంబరు 3

1955 లో సూయజ్ కాల్వ యుద్ధంలో ఒక బ్రిటిష్ ఆఫీసరు చనిపోయినందుకు ఈజిప్టువారు ఒక వస్తుప్రదర్శనశాలను నిర్మించాలని తలపెట్టడంవల్ల, మొన్ననే మళ్లీ దౌత్యసంబంధాలు నెలకొల్పుకొన్న బ్రిటిష్ అరబ్ రిపబ్లిక్కులమధ్య పొరపొచ్చులు ప్రారంభమయ్యాయి

ఈ యుద్ధంలో ఈజిప్టు సైనికులు ఖైదుచేసి బంధించిన బ్రిటిష్ ఆఫీసరు ఆంథోనీమూర్‌హౌస్ పేరుతో, ఈ వస్తుప్రదర్శనశాలను నెలకొల్పుతారట. ఇదికాక ఆల్ అహ్ అనే ఈజిప్టు పత్రికకు 'మూర్' పేరు పెట్టనున్నారు

ఈ మూర్ ప్రదర్శన శాలలో బ్రిటిష్ ఆఫీసరు ఈజిప్టు సైనికులు ఎలా ఎత్తుకొనిపోయింది, అతణ్ణి ఎలా త్రాళ్లతో కట్టివేసి పెట్టెలో బంధించిందీ మొదలగు వివరాలు చిత్తరువులు ప్రదర్శిస్తారు

ఈ బ్రిటిష్ ఆఫీసరు తుదకు చనిపోయాడు.

ఈవార్త చేరుతూనే బ్రిటన్ పత్రికలు పెద్దగోల ప్రారంభించాయి. కైరోలోని బ్రిటిష్ రాయబారి అరబ్ రిపబ్లిక్ విదేశాంగశాఖకార్యాలయానికి వెళ్ళి ఈ విషయమై నేడు వాకబు చేశారు.

దొంగల నైపుణ్యం

లండన్, డిసెంబరు 3

"అసోసియేటెడ్ న్యూస్‌పేపర్స్ కంపెనీ కార్యాలయంలో నిన్న దొంగలు జొరబడి ఇనప్పెట్టెలోని 25 వేల పౌనులు (8,75000) నగదును ఎత్తుకొనిపోయారు.

దీన్నిగురించి పోలీసులు ఇలా వ్యాఖ్యానించారు "అద్భుతమయినపనిబలే చాకచక్యంగా పని చేశారు దొంగలు."

'నేకమిషను సూచనలు సోషలిజానికి వ్యతిరేకం'

అఖిల భారత రైల్వే ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ గురుస్వామి విమర్శ

ఖరగ్‌పూర్, డిసెంబరు 3

నేకమిషన్ నిజానికి సోషలిస్టు సమాజానికి వ్యతిరేకంగా నున్నదని అఖిల భారత రైల్వేఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ గురుస్వామి నిన్న యిక్కడ జరిగిన బహిరంగ సభలో వివరించారు.

ఆగ్నేయరైల్వేసిబ్బందియూనియన్ ఇక్కడ్నే బహిరంగసభ ఏర్పాటు చేసింది. 7 వేలమంది రైల్వే సిబ్బంది ఈ బహిరంగసభలో పాల్గొన్నారు శ్రీ గురుస్వామి ఇంకా ఈ విధంగా ప్రసంగించారు.

భారత ప్రభుత్వం సోషలిస్టు సమాజస్థాపన తనలక్ష్యంగా పేర్కొన్నది. సోషలిజం అంటే తక్కువ పనిగంటలు,ఎక్కువ జీతాలు, సెలవు సౌకర్యాలు మొదలైనవి ఏర్పాటుచేయడం. కాని ఈ నేకమిషన్ నివేదిక సోషలిస్టు సమాజానికి వ్యతిరేకంగా ఉన్నది.

ఇంతవరకూ రైల్వే సిబ్బంది అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు, సెలవులు, ఉచిత ప్రయాణ సౌకర్యాలు, కొంతమంది విషయంలో జీతాలూ ఈ నివేదికలో తగ్గించ బడ్డాయి.

తరుకువప్పగించిన బాధ్యతను నిర్వహించే సమర్థత నేకమిషన్ సభ్యులకు లేదు.

రైల్వేలో అప్పుడప్పుడూ పనిచేసే కార్మికుల విషయంలో నేకమిషన్ సిఫారసులు మరీ దారుణంగా ఉన్నాయి. లోపభూయిష్టంగా ఉన్న ఈ నివేదికను సంతోషంతో అంగీకరించమని వాసవదా ఉద్యోగులకు సలహాయిస్తున్నారు. కాని ఉద్యోగులు తమ హక్కుల కొరకు పోరాడి, సాధించుకోవాలి. (వి. వి.)

సింగపూరుకు అంతరంగిక స్వపరిపాలన

సింగపూరు, డిసెంబరు 3

సింగపూరు(రాష్ట్రపతి)గా ప్రజ్ఞగుంగా యాంగ్ డిపెయ్తవాన్ అనే ఒక మలయా దేశీయుడు నేడు ప్రమాణస్వీకారం చేశారు

ఈ ప్రమాణ స్వీకార సందర్భంలో మలయా ప్రభుత్వానికి సింగపూరు జండాఎగరవేసి జాతీయగీతంపాడారు కాని సింగపూరుకు అంతరంగిక స్వపరిపాలనాధికారమే ఇవ్వబడింది సింగపూరు 'రాష్ట్రపతి' బ్రిటిష్‌రాణి ప్రతినిధి, మాత్రమే పైప్రమాణ స్వీకారోత్సవం బ్రిటిష్ జాతీయగీతంతో ప్రారంభమయి, మళ్ళా దానితోనే ఆఖరయింది

ఆంధ్రప్రదేశ్‌లో విద్యాభివృద్ధి
60-61 లో 250 లక్షలు కేటాయింపు

హైద్రాబాద్, డిసెంబరు 2

ద్వితీయ ప్రణాళిక ఆఖరు సంవత్సరంలో 2 కోట్ల 50 లక్షల రూపాయలను, సాంకేతిక విద్య మినహాయించి, మిగతా విద్యాభివృద్ధికి ఖర్చుపెట్టడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన పథకాలకు ఖర్చయ్యే 1 కోటి 34 లక్షల రూపాయిలు, ఈ మొత్తంనుండి గాక వేరుగా ఖర్చుపెట్ట బడుతుంది.

ప్రాథమిక విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం పథకంలో ఈ క్రింది ముఖ్య విషయాలున్నాయి. ఉద్యోగంతుల్లో నియోగం తగ్గించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించడం బేసిక్ విద్యలో శిక్షణ పొందడానికి పంపబడిన ఉపాధ్యాయుల స్థానాల్లో, మరి కొంతమందిని నియమించడం

సెకండరీ విద్యకు సంబంధించినంత వరకూ, హైస్కూళ్ళను హయ్యర్ సెకండరీ స్కూళ్ళుగా మార్చడమూ, శాస్త్రీయ పాఠాల బోధనా పద్ధతిని అభివృద్ధి చేయడమూ, సాంఘిక విద్యా పాఠ్యాంశమూ ఉండాలని ప్రతిపాదించబడింది.

తృతీయ ప్రణాళికలో రూపొందించినట్లుగా 6 నుండి 11 సంవత్సరాల పిల్లలకు నిర్బంధోచిత విద్యకై సన్నాహకచర్యలు 1960-61 సంవత్సరంలో తీసుకోబడ్డాయి తెలంగాణా ప్రాంతంలో అదనంగా 25 ఉపాధ్యాయ శిక్షణాకేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి మరో 50 కేంద్రాలు 60-61 సంవత్సరంలో ప్రారంభించబడ్డాయి. ఈ విస్తరణ పథకానికి సుమారు 90 లక్షల రూపాయిలవుతుంది ఈ ఖర్చును కేంద్రమే భరిస్తుంది.

భారతదేశంలో పాకిస్తాన్ కొత్త రాయబారి

కరాచీ, డిసెంబరు 3

కరాచీలోని సుప్రసిద్ధ న్యాయవాది శ్రీ ఎ. కె బ్రోహి భారతదేశంలో పాకిస్తాన్ రాయబారిగా నియమించారు

పరిశోధనకు సౌకర్యాలు
విశ్వవిద్యాలయాలకు ఆంధ్ర ప్రభుత్వ నిధులు

హైద్రాబాద్, డిసెంబరు 2

ప్రస్తుత కాలఅవసరాలకు సరిపడునట్లుగా పరిశోధనలు సాగించేందుకూ తదితర అభివృద్ధిని సాధించేందుకూ ఉస్మానియా, శ్రీ వెంకటేశ్వర,ఆంధ్ర విశ్వవిద్యాలయాలకు నిధులను ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది

ఈ విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం ప్రభుత్వ బ్లాకులనుండి స్వీకరిస్తూన్న నిధులనుగాక అదనంగా వీటికి ఈ నిధులివ్వబడ్డాయి.

తృతీయ ప్రణాళిక పెట్టుబడిలో విద్యకు 31 కోట్ల రూపాయలు కేటాయించబడ్డాయి. అభివృద్ధి నిధిగా ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 50 లక్షలూ, శ్రీ వెంకటేశ్వర ఆంధ్ర విశ్వవిద్యాలయాలకు రెండు ఒక 40లక్షల నిధులూ కేటాయించబడ్డాయి.

తృతీయ ప్రణాళిక విద్యా పథకంలో ప్రాథమికవిద్యకు ప్రాముఖ్యత యివ్వబడింది 6 నుండి 11 సంవత్సరాల పిల్లల విద్యకు 31 కోట్లలోనూ, 22 కోట్ల రూపాయలూ కేటాయించబడింది.

విద్యా ప్రణాళిక ముఖ్యోద్దేశ్యమే 6 నుండి 11 సంవత్సరాల పిల్లలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య నేర్పాటుచేయడం. ఈపథకంప్రకారం అదనంగా 20 లక్షల 80 వేల మంది పిల్లలను చేర్చుకోవలసి వుంటుంది 52 వేల మంది ఉపాధ్యాయులు కావలసి వుంటారు. ఈ కార్యక్రమం దశలవారీగా సంవత్సర, సంవత్సరమూ ముందుకు తీసుకుపోబడ్తుంది. 61-62 సంవత్సరంలో 6-7 సంవత్సరాల పిల్లలకూ, 62-63-6 నుండి 8 సంవత్సరాల పిల్లలకూ, పైవిధంగా 1966 సంవత్సరం వచ్చేటప్పటికి 6 నుండి 11 సంవత్సరం వయస్సు పిల్లలందరకూ ఈ పథకం వర్తింపచేయాలి

సెకండరీ విద్యకు సంబంధించినంత వరకూ 11 నుండి 14 సంవత్సరాల వయసుగల పిల్లలను అదనంగా 2 లక్షల 58 వేల మందిని ఈ పథకం ప్రకారం చేర్చుకోవలసిఉంటుంది. 14 నుండి 17 సంవత్సరాల వయస్సుగల విద్యార్థులను 20 వేల 4 వందల మందిని చేర్చుకోవలసిఉంటుంది అందులకై పదివేలమంది ఉపాధ్యాయులను నియమించాలి.

ఈ పథకం ప్రకారం 2 వందల హైస్కూళ్ళను హాయ్యర్ సెకండరీ గ్రేడ్ స్కూళ్ళగా పెంచవలసిఉంది బహుళలక్ష్య హైస్కూళ్లలో విభిన్న పాఠ్యాంశాలను ప్రవేశపెట్టవలసిఉంది

ఈ ప్రణాళికలో, ఎయిడెడ్, ప్రభుత్వ పాఠశాలలకు అదనపు నిధుల ఏర్పాటు జరిగింది అదనంగా సాంఘిక విద్యా కేంద్రాలనూ, వయోజనులకూ, పిల్లలకూ కావలసిన సాహిత్యాన్ని తయారుచేయించడానికి ఈ ప్రణాళికలో ఏర్పాటు జరిగింది యన్. పి. సి, ఎ సి పి దశాల అభివృద్ధికి 36 లక్షల 50 వేల రూపాయలు కేటాయించబడింది. అదిగాక, ఇంకా ఆట స్థలాలూ,స్టేడియంలూ, ఓపెన్-ఎయిర్ థియేటర్లూ ఏర్పాటుచేయడానికి ఈ ప్రణాళిక సంకల్పం.

వాల్తేరులో వచ్చేనెలలో అఖిలభారత చెరకు పరిశోధన సిబ్బంది సభ

అనకాపల్లి, డిసెంబరు 3

అఖిలభారత చెరకు పరిశోధన, అభివృద్ధి సిబ్బంది సభ 1960 జనవరి 4 నుండి 8 వ తారీఖువరకూ వాల్తేరులో జరుగుతుంది ఈసభ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆహ్వానంపై జరుగుతుంది

ఈసభ ఏర్పాట్లకు, వ్యవసాయశాఖలో ముఖ్యంగా చెరకు శాఖ బాధ్యత వహిస్తుంది. ఈ సభకు అనధికారులతో ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది. ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా శ్రీ పి యల్ యన్ రాజు ఆయన అనేక సహకార చెరకు ఫ్యాక్టరీలకు కారకుడు. ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ కె. యస్. దత్తా ఉపాధ్యక్షుడు.

బెంగాల్లో పంచదార పెరుగుదల
విమర్శకు శ్రీ సేన్ మౌనం

కలకత్తా, డిసెంబరు 3

గత కొద్దివారాల్లోనూ విపరీతంగా పెరిగిపోయిన పంచదార ధరలను గురించి అనేకమంది కాంగ్రెసు, ప్రతిపక్షాల శాసన సభ్యులు పశ్చిమ బెంగాల్ శాసనసభలో డిప్యూటీ స్పీకరు దృష్టికి తెచ్చారు

ప్రశ్నోత్తర సమయం అయిపోయిన తర్వాత, శాసన సభ్యులీవిధంగా ప్రసంగించారు

నిల్వదార్లు కృత్రిమంగా పంచదార కొరతను సృష్టించారు. ప్రస్తుతం కేజీ పంచదార రు 1-38 న పైచిలుకు అమ్ముతోంది, నాల

బజారు ధరలు

విజయవాడ, డిశంబరు 4
(మధ్యాహ్నం గం॥ 1 వరకు)

బంగారం ధరలు

తులము పాట్లా	125	0 0
మాస	123	0 0
వరకు	82	0 0
కొండి 100 తులములు	205	0 0
తులము	2	1 6

ధాన్యా ధరలు

24 డిసెంబరు	క్వి 84	0 0
వంకసన్నాలు	82	0 0
12 డిసెంబరు	స్టాకులేదు	
అక్కుళ్ళు	28	0 0
కనుకు	28	0 0
కొబ్బరిపని	28	0 0

బియ్యం ధరలు

24 డిసెంబరు	క్వి 78/-	80 0 0
వంకసన్నాలు	74	0 0
12 డిసెంబరు	స్టాకులేవు	
అక్కుళ్ళు	68	0 0
కనుకు	68	0 0
కొబ్బరిపని	68	0 0

అపరాల ధరలు

మినుములు 240 కా॥ (పెట్టిది)	48/-	49 0 0
కందులు	40/-	48 0 0
పల్లపెసలు (మూగాని)	46/-	49 0 0
పచ్చపెసలు 280 కా॥	47/	48 0 0
పచ్చపెసలు (పెట్టిది)	43/-	46 0 0
పెసరలు (దేశవాళీ)		40 0 0
పెసరలు (పంజాబు)		85 0 0
ధనియాలు 26 కుంచాలు		70 8 0
పులవలు		88 0 0
ఆముదాలు	45/-	46 0 0
పంచదార (పుయ్యూరు)		118 0 0
కొబ్బరినూనె డబ్బా		40 0 0
నెల్లూరి నుణుగు		9 12 0
నెల్లం "	5-8-0	6 14 0
మిర్చి "	28/-	85 0 0
నీకుల్లి	2-4-0	2 10 0
చింతపండు (కు॥)	13-0-0	18 0 0
నువ్వులనూనె "		86 0 0
తేయకోడపప్పు 177 కా॥		
బొగ్గుపేట		68 0 0
కోడాడ		61 8 0
నూనె నుణుగు		17 4 0
తేక 160 కాసులు		24 12 0
కొబ్బరికాయలు 1000 పాతవి		252 0 0
" క్రొత్తవి		190 0 0
పంచులు 100		110 8 0
డిటో ఫార్వర్డు		101 0 0
తవుడు 2 వ పట్టు		10 0 0
" 3 వ పట్టు		14 0 0

డాక్టరుడిగ్రీపొందండి!
ఇంటివద్దనున్నప్పుడు పోస్టల్‌ట్యూషన్ ద్వారా ప్రభుత్వరిజిస్టర్డు కాలేజీవుండి డిప్లొమా పొందగలరు. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి
INDIAN HOMEOPATHIC COLLEGE,
(NAVI JOLI UNDUR CITY

టెండరు నోటీసు
ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్ట్‌మెంటు

ఈ దిగువ నుదహరించిన పనికి సీలు చేసిన టెండర్లు యిల్ యస్. ఫారములో శ్రీ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ యింజనీరు వారిచే వారి ఆఫీసులో తేదీ 5-1-1960 సాయంత్రము గం॥ 4-00 లు వరకు తీసుకొనబడును. మిగతా వివరములకు శ్రీ సూపరింటెండింగ్ యింజనీరువారికి దరఖాస్తు పెట్టుకొనవలెను.

పనిపేరు 1 ప్రకాశం బారేజికి సీతానగరమువైపున ప్రవేశ ద్వారమును నిర్మించుట (ముఖ్యకట్టడముమాత్రము, టెండరు ఫారముల ఖరీదు రు 5-10, ప్రథమ ధరావతు రు 2,000, అదనపు ధరావతు రు. 2,000

2. శిల్పములను చెక్కిన రాతి పలకలతో, ప్రవేశ ద్వారమును అలంకరించుట. టెండరు ఫారముల ఖరీదు రు. 10-20, ప్రథమ ధరావతు రు 2,200, అదనపుధరావతు రు 2,200

టెండరు ఫారములకొరకు దరఖాస్తుకు ఆఖరు తేదీ 24-12-59.

పి కృష్ణారెడ్డి, సూపరింటెండింగ్ యింజనీరు - విజయవాడ సర్కిల్.

సభలుసమావేశాలు

నెల్లూరుజిల్లా కావలి తాలూకా వ్యవసాయ కార్మికసంఘ కార్యవర్గ సమావేశము డిసెంబరు నెల 12 తేదీ ఉదయం 8 గంటల నుండి 13 వ తేదీ వరకు జక్కులపాలెంలో జరుగుతుంది కార్యవర్గ సభ్యులంతా డిసెంబరు 11 తేదీరాత్రికి జక్కులపాలెం చేరుకోవాలి సమావేశమునకు జిల్లా వ్యవసాయకార్మికసంఘప్రధాన కార్యదర్శి శ్రీ షేకు కాలేషాగారు హాజరగుదురు

♦ ♦ ♦

వరంగల్లుజిల్లా జనగామ తాలూకా రైతుసంఘ కార్యకర్తల సమావేశం డిసెంబరు 8 వ తేదీన జనగామలో జరుగుతుంది కార్యకర్తలు 7 వ తేదీ సాయంత్రానికే జనగామ చేరుకోవాలి

♦ ♦ ♦

ఈనెల 5, 6 తారీఖుల్లో పల్నాడు తాలూకా జూలకల్లులో తాలూ కమ్యూనిస్టుపార్టీ సమావేశం జరుగుతుంది.

♦ ♦ ♦

నూజివీడు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ అత్యవసర సమావేశం డిశంబరు 5వ తేదీ సాయంత్రం 4 గంటలకుముసుమూరులో జరుగుతుంది.

రేడియో

ఆదివారం డిసెంబరు 6

విజయవాడ

357.1 మీటర్లలో (840 కిలో సైకి)

ఉదయం 6-30 శుభోదయము, 6-35 ప్రసార విశేషాలు, 6-40 భక్తి రంజని, 7-0 తె వా, 7-15 'అమర వాణి', 7-30 వాద్యబృందం, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం వా, 8-15 హిం వా, 8-30 పాలపిల్ల, మధ్యాహ్నం 12-30 బెజవాడ విశ్వనాథరావు చౌదరి, 1-03 కుంతలా రామన్, 1-30 వాద్యసంగీతం, 1-50 తె వా, సాయంత్రము 6-0 స్థానికి ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 వార్తాచిత్ర సమీక్ష, 7-40 లలిత సంగీతం పున్నమరాజు సీత, అవసరాల సత్యవతి, 8-0 బెజవాడ విశ్వనాథరావు చౌదరి, 8-30 (ఫి రి), 8-45 డి కె. పట్టమ్మాల్, 9-0 ఆం వా, 9-15 లలిత సంగీతం, 9-30 ఆంధ్ర దేశపు జానపద గేయాలు, 10-0 భక్తి రంజని, 10-30 సమాప్తి

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీటర్లలో (740 కిలో సైకి)

ఉదయం 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె వా. 7-15 విజయవాడవారి, 7-30 రాగలక్షణము, 7-45 సంగీత శిక్షణ, 8-0 ఆం. వా, 8-15 హిం వా, 8-30 కాశీరుల్లాదేవి 8-45 పిల్లలకు కొత్త పాటలు, 9-0 పిల్లల కార్యక్రమము, మధ్యాహ్నము 12-30 చిత్రజగత్, 1-0 'రంగవల్లి', 1-30 ప్రాదేశిక సుగమసంగీత్, 1-50 తె వా, 2-0 శాస్త్రీయ సంగీత్, 2-10 ఉ వా, 2-40 చిన్నపిల్లలకు సాయంత్రము 6-0 స్థానికి ప్రకటనలు, 6-5 ప్రాం. వా, 6-15 'నగర వాణి' ధర్మశాల (వాటిక) రచన, నిర్వహణ 'అరవి', 7-0 తె వా, 7-15 కన్నడ శ్రోతలకు, 7-30 యాసకము (ఉర్దూ), 8-0 చిత్రసీమ, 8-45 కె ఎమ్ షేక్ - భుజన్, 9-0 ఆం వా, 9-15 ఉ. వా, 9-30 ఆంధ్ర దేశపు జానపద గేయాలు (వి రి), 10-0 భక్తిరంజని పాటలు, 10-30 సమాప్తి

హైద్రాబాద్ - (బి)

42.02 మీ (7140 కిలో సైకి)

ఉదయము 6-30 సుప్రభాత్, 8-45 వయొలిన్, మధ్యాహ్నము 12-30 చిత్రజగత్, 2-10 శాస్త్రీయ సంగీతము, 2-20 చిన్నపిల్లలకు, సాయంత్రము 6-0 స్థానిక ప్రకటనలు, 6-15 గ్రామస్థులకు, 7-0 తె. వా, 7-15 గ్రామస్థులకు, 7-30 వయొలిన్, 8-0 చిత్రసీమ, 9-15 భక్తి సంగీతము, 9-30 హైద్రాబాద్ ఎ వారి, 10-30 సమాప్తి.

శిస్తుల, అప్పుల వసూళ్లను వెంటనే వాయిదా వేయాలి

ప్రభుత్వానికి నెల్లూరుజిల్లా కమ్యూనిస్టుసమితి విజ్ఞప్తి
తగిన వర్షంలేక చాలచోట్ల ఆధ్వాన్న పరిస్థితులు

నెల్లూరు, డిసెంబరు 2

ప్రభుత్వం రుణాల, శిస్తుల వసూళ్ళను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ నెల్లూరుజిల్లా కమ్యూనిస్టు సమితి తీర్మానించింది

ఈ సమావేశం నవంబరు 29, 30 డిసెంబరు 1 వ తేదీలలో యిక్కడ జరిగింది శ్రీ జి ఏ. పద్మనాభయ్యగారు అధ్యక్షత వహించారు 45 మంది సభ్యులు హాజరైనారు

శ్రీయుతులు తాటిపర్తి చిన వెంకయ్య, మొగళ్ళపల్లి జగన్నాథం గారల అకాల మరణమునకు తీవ్ర సంతాపం ప్రకటించారు

ప్రదేశ్ కమ్యూనిస్టుసమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణగారు మీరట్‌లో జరిగిన జాతీయసమితి సమావేశతీర్మానం, నేటి రాజకీయ పరిస్థితులపైన రిపోర్టు యిచ్చారు తరువాతి జిల్లా సమితి సెక్రటేరియట్ సభ్యులు శ్రీ షాలేషాగారు పార్టీ నిర్మాణము మీద నమితి కార్యదర్శి శ్రీ బి. శంకరయ్యగారు మునిసిపల్ సమితి పంచాయతీల ఎన్నికలమీదనూ రిపోర్టు యిచ్చారు చర్చలు జరిగిన తర్వాత అవి ఏకగ్రీవంగా అంగీకరింపబడ్డాయి. తరువాత ఆడిట్ కమిటీకి శ్రీ పి రామకోటయ్య (కన్వీనర్) శ్రీ మోటపోతుల శంకరయ్య, శ్రీ జక్కా వెంకయ్యగారలు ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినారు.

పిమ్మట ఈ క్రింది తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించారు

"ఆహార పదార్థములు, నిత్యజీవితావసర వస్తువుల ధరలు అకాశాన్నంటుతున్నా ఏ మాత్రం పట్టించుకోని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసిస్తున్నాము ఈ క్రింది చర్యను వెంటనే తీసికొనవలసిందిగా కోరుతున్నాము.

1 ప్రతి 500 కుటుంబాలకు ఒక చౌక దుకాణం పెట్టాలి

2 నెల్లూరు బియ్యం రూపాయకు రెండుశేర్లు, ఉత్తరాబియ్యం రూపాయకు 2½ శేర్లు అమ్మించాలి

3 ప్రభుత్వమే ఆహారధాన్యములతో వ్యాపారాన్ని నిర్వహించాలి"

ఈ విషయమై గ్రామ గ్రామాన సభలు జరిపి ఆర్థికబంధకాలు పంతిరములు పేకరించి, ప్రభుత్వదృష్టికి తేవలసినదిగా అన్నిశాఖలను సభవారాదేశించారు

"చేతికి పంటలురాక, నిత్య జీవితావసర వస్తువులధరలు పెరిగి, పిన్నల భారంచే పేద, మధ్యతరగతి రైతులు సతమతమవుతున్న సమయంలో సాగు నష్టబకాయిలను, వివిధ రకాల ప్రభుత్వ అప్పులను వివక్షణారహితంగా గ్రామాలపైబడి ప్రభుత్వము వసూలుచేయుటను నిరసిస్తున్నాము. ప్రస్తుతం వీటి వసూలును వాయిదా వేసి కోతలతరుణంలో వసూలు చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుతున్నాము"

"ఇంతవరకు పేద రైతులు, వ్యవసాయ కార్మికులు, చెరువులకు హాని కలిగిందని రీతిని, రైతాంగమునకు నష్టము లేని చెరువు కర్రాలను చాలా ఏళ్ళ నుండి సాగుచేసుకొంటున్నారు. కానీ ఈ అక్టోబరు 7 న ప్రభుత్వము జారీ చేసిన జి వో (నం 2065) వలన ఈ పేదలకు తీరని నష్టము కలుగుతుందిగాన ఆ జి ఓ ను రద్దుచేయవలసినదిగా ప్రభుత్వమును కోరుతున్నాము"

ఉరవకొండ సబ్‌తాలూకాలో నీరసించిన పంటలు

ఉరవకొండ, డిసెంబరు 2

ఉరవకొండ సబ్‌తాలూకా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ పి హనుమంతరెడ్డిగారు యిలా ప్రకటిస్తున్నారు

అనంతపురంజిల్లా ఉరవకొండ సబ్‌తాలూకాలో ఈ సంవత్సరం ముఖ్య పుబ్బ కార్తెలలో వర్షము లేనందువల్ల తాలూకా మొత్తంపైన పేరుకనగ పూర్తిగా దెబ్బతింది. వాలుగడ్డాలకు మించి ఎక్కడా పండలేదు ఇక కొర్ర మాత్రం తాలూకా మొత్తంమీద ఎనిమిదగాలకు మించకుండ పండింది. తర్వాత యీ నాటివరకు వర్షము రానందువల్ల ప్రత్తి జొన్న పంటలు పండుట అనుమానం

గతసంవత్సరం వలసపోయిన కూలీలు చాలమంది తిరిగిరాలేదు ఉన్నకొద్ది మంది కూలీలకు కూడ చాలకొద్ది రోజులకు సరిపడునంత కూలిపనులు మాత్రం తాలూకాలో ఉన్నవి

అంతంత మాత్రంగా పండిన యీ పెద్ద కొర్ర పంటను వారు కనకాల అప్పులకు ఏ విధంగా అర్పాలి? ఏ విధంగా కుటుంబపోషణ జరుపుకోవాలి అని అయోమయస్థితిలో రైతులు ఉన్నారు.

1867 వ ఫసలీలో పేరుకనగ, పత్తి అనంతపురం జిల్లాలో దెబ్బతిన్నది ఆ సంగతులు అప్పుడప్పుడే క్రొత్తగా విధింపబడిన వ్యాపారపు పంటలపైని పన్ను శాశ్వతంగా రద్దు చేయాలని జిల్లా రైతుసంఘం తీవ్రమైన ఆందోళన జరిపింది తుదకు తాత్కాలికంగానైనా దీనిని మాఫీచేయునని కోరింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఆనాటి తమ కళ్యాణదుర్గం తాలూకా పర్యటనలో అంగీకరించి తాత్కాలికంగా వాణిజ్య పన్నును రద్దుచేశామన్నారు తర్వాత 1368 ఫసలీలో తాలూకాను తీవ్ర క్షామము ముంచేశింది.

ఈలాంటి పరిస్థితిలో 1367, 1368, 1369 ఫసలీల శిస్తులు, వాణిజ్య పన్నులు, బుణబకాయిలు వసూలు చేస్తామని తెలుస్తున్నది.

కాబట్టి 1367 ఫసలీ వాణిజ్య పంటల పన్నును రద్దుచేయాలి. 1368 లో కొర్ర మాత్రమే అంతంత మాత్రం గనుక శిస్తు రెమిషన్ యివ్వాలని కోరుతున్నాము. అలాగే అప్పు బకాయిలను వాయిదా వేయాలని కోరుతున్నాము. మరియు వ్యవసాయ కూలీలకు కరువు పనులు పెట్టించి పనులు చూపించాలి, రైతాంగాన్ని కష్టపరిస్థితుల్లో వేధించకుండా, అవసరమయిన బుణపరపతి నివ్వాలనికూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాము"

ఇల్లెందు తాలూకాలో అడవిగడ్డలు తింటున్న అభాగ్యులు

ఇల్లెందు, డిసెంబరు 2

ఖమ్మం జిల్లా ఇల్లెందు తాలూకా చేతంపూడి, టేకులపల్లి, తరికలపూడి, కోయగూడెం, తుమ్మలబంక, చేట్రావుపెలుకి, రాములపాడు, క్రిష్టారం వగైరా గ్రామాలలో నిత్తనం సమయంలోనే సరిగా పడునుకాలేదు. కాని అదునుమించి పోతుందని రైతులు విత్తనం వేశారు తరువాత ఇటీవల రెండు మూసాలుగా ఒక చినుకైనా పడలేదు. పైగా వింక, తలపిట్ట వర్షరాతెగుళ్ళతోడైనాయి ఈ ప్రాంతాలలో ఒకే ఒకపంట జొన్నపంట అది కూడా వాడిపోతూగా దెబ్బతిన్నది రెండు తేక మూడెకరాలకంటె ఎక్కువ పండేటట్టులేదు.

పైన పుదహరించిన గ్రామాలలో నుండి కోయలు బ్రతుకు తెరువుకోసం భార్య పిల్లలను యిండ్లను వదలివేసి పాల్వంచతాలూకాకు అడవికర్ర కొట్టుకొని తీసించడానికి వెళ్ళారు ఇండ్లవద్ద వున్న స్త్రీలు ప్రతిరోజు అడవులకు వెళ్లి వల్లసన్నగడ్డలు, తెల్లసెన్నగడ్డలు, దొడ్లేరు గడ్డలు, గోవింద గడ్డలు, అల్ల గడ్డలు మొదలైన దుంపగడ్డలు తినికాలం గడుపుచున్నారు.

వర్షాలు ఆనట్టుకు చేతంపూడి ప్రాజెక్టు యెడమకాల్వ కలసినట్లయితే అదనంగా 1000 యెకరాలు సాగవుతుంది ఈపని వెంటనే ప్రారంభించి కరువుపనులు పెట్టి ప్రజలను కరువు నుండి కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు కోరుతున్నారు. (వి వి)

ఇంజనీరింగు విద్యార్థుల స్కాలర్ షిప్పులు డిసెంబరు 13 లోపున మంజూరు చేయాలని శాసన సభ్యుని మనవి

కాకినాడ, డిసెంబరు 2

ఆఖరు సంవత్సరం యింజనీరింగు విద్యార్థులు ఇండియాస్టడీ టూర్‌కు ఈ నెల 18 వ బయలుదేరనున్నారని తెలుస్తూవుంది. ఈ విషయంలో ముఖ్యంగా కాకినాడ మొదలైన పట్నాలలో ఆఖరు సంవత్సరం ఇంజనీరింగు చదువుతూన్న హరిజన విద్యార్థుల స్కాలర్‌షిప్పులను ప్రభుత్వము వారు ఈనెల 13 లోపునే మంజూరు చేసి ఆయా కాలేజీల ప్రిన్సిపాల్సుకు వెంటనే తెలియపర్చకపోతే స్టడీ టూరుకు పోవనున్న హరిజన విద్యార్థులకు చాల యిబ్బంది ఏర్పడుతుంది

అందుచేత ప్రభుత్వము వారు ముఖ్యంగా ప్రదేశ్ సాంఘిక సంక్షేమ డైరెక్టరుగారు వెంటనే చర్యతీసుకుని ఇంతవరకు స్కాలర్‌షిప్పులు గ్రాంటు చేయకుండా వున్న కాకినాడ మొదలైన ఇంజనీరింగు కాలేజీల హరిజన విద్యార్థుల స్కాలర్ షిప్పులను 13 వ తేదీలోపు మంజూరు చేసినట్లు ఆయా ప్రిన్సిపాల్సుకు తెలియజేయాలని శాసనసభ్యులు శ్రీ గంజి కాశీవిశ్వేశ్వరావుగారికి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పైకాని ప్రమాదంలో యువకుని మరణం

గూడూరు, డిసెంబరు 2

నెల్లూరుజిల్లా ఊటుకూరులోని మీనాక్షి సుందరం మైకాగనిలో నవంబరు 26 న ఇనుపమోకు తెగిపోవడంతో ట్రక్కుమీదపడి పోవుగంటి ఓబయ్య అను యువకుడు ప్రమాదకరమైన దెబ్బలుతగిలి మరణించాడు.

కమ్యూనిస్టుపార్టీకి కష్టజీవుల కానుకలు

ఖమ్మం, డిసెంబరు 2

ఖమ్మంలో బురహాన్‌పురం వార్డు కమ్యూనిస్టు సభ్యులు ఒక యకరం భరోతగోసి తద్వారా సంపాదించిన 100 సేర్ల ధాన్యాన్ని కమ్యూనిస్టు పార్టీ నిధికి సమర్పించారు.

గుడివాడతాలూకాలో

గుడివాడ, డిసెంబరు 2

కృష్ణాజిల్లా గుడివాడతాలూకాలోని క్రింది ఆరు గ్రామాలవారు వరికోతల్లో పాల్గొని మొత్తం రు. 297 లు కమ్యూనిస్టుపార్టికి సమర్పించారు. ఆయా గ్రామాలు, ఎంతమంది పాల్గొన్నది, మొత్తము క్రింద యివ్వబడింది. కోడూరు 80 మంది రు. 54 లు, అప్పికట్ల 100 మంది రు. 100 లు, దండపాడు 100 మంది రు. 100 లు యలమర్రు 40 మంది రు 85 లు, వెన్నవపూడి 40 మంది రు. 35 లు, పామర్రు 80 మంది రు 27 లు,

రేపల్లె తాలూకాలో

రేపల్లె, డిసెంబరు 2

రేపల్లె తాలూకాలోగూడా క్రింది గ్రామాల్లో కమ్యూనిస్టు సభ్యులు, సానుభూతిపరులు వరికోతల్లో పాల్గొని ఆహారాని కమ్యూనిస్టుపార్టికి సమర్పించారు. వివరాలు

సంగుపాలెం 50 మంది రు 50లు, పెదపులిచర్ల 25 మంది రు 25 లు, బొబ్బర్లంక 50 మంది రు 40 లు, చేతపూడి 30 మంది రు 20 లు, అప్పాపురం 25 మంది రు 30 లు, ఇతర గ్రామాల్లోకూడా పార్టీశాఖలు వరికోతల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కృషి చేస్తున్నాయి

వలివర్తిపాడు

గుడివాడ తాలూకా వలివర్తిపాడు గ్రామ యువకులు 17 మంది 8 యకరాలు వరికోతకోసి రూ 20/- లు కమ్యూనిస్టుపార్టి నిధికి సమర్పించారు

వ్యవసాయకార్మిక సంఘ శ్రమదానం

తైకలూరు, డిసెంబరు 2

కైకలూరు తాలూకా ములకలపల్లి గ్రామ వ్యవసాయ కార్మికులు మొత్తం 66 (స్త్రీలు 20 మంది) నవంబరు 22 న 6½ యెకరాలు వరికోత కోసి రు 50 లు వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు.

అప్పికట్ల

గుడివాడ తాలూకా అప్పికట్ల గ్రామ వ్యవసాయకార్మికులు 93 మంది 10 ఎకరములు వరికోతకోసి రు 100 లు వ్యవసాయకార్మిక సంఘనిధికి ఇచ్చారు.

దొండపాడు

దొండపాడు గ్రామ వ్యవసాయ కార్మికులు, తదితర మిత్రులు 115 మంది 8½ యకరములు వరికోతకోసి రు 115 లు వ్యవసాయ కార్మిక సంఘ నిధి కర్పించారు.

నత్తారామేశ్వరం

తణుకు తాలూకా నత్తారామేశ్వరం గ్రామ వ్యవసాయ కార్మిక స్త్రీ పురుషులు 80 మంది వరికోతకోసి వచ్చిన రు 85 లు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘానికి సమర్పించారు.

పాలి

తణుకు తాలూకా పాలి గ్రామ వ్యవసాయ కార్మికులు 40 మంది స్త్రీపురుషులు కలిసి వరికోత కోసి వచ్చిన రు 40 లు తాలూకా వ్యవసాయకార్మికసంఘానికి సమర్పించారు

పెనుమంట్ర

తణుకు తాలూకా పెనుమంట్ర గ్రామ వ్యవసాయ కార్మిక స్త్రీ పురుషులు 88 మంది వరికోతకోసి వచ్చిన రు 80 లు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ నిధికి సమర్పించారు

'మాకు మున్సిపాల్టీవద్దు' మంత్రికి చిలకలూరిపేట పౌరుల విన్నపం

గుంటూరు, డిసెంబరు 1

చిలకలూరిపేట, పురుషోత్తపట్టణములను కలిపి మునిసిపాలిటీగా చేయాలన్న ప్రతిపాదనను విరమించి యథాస్థితిని కొనసాగించాలని మంత్రి శ్రీ సంజీవయ్యగారికి యిక్కడ చిలకలూరిపేట పట్టణ విశ్వ సేవాసమితి రాయబారవర్గం వారు ఒక మెమొరాండం సమర్పించారు

చిలకలూరిపేట సబ్‌తాలూకాను ఏర్పరచాలనీ, అక్కడ చెంచి మేజస్ట్రీటు కోర్టును ఏర్పాటు చేయాలని కూడా అందులో విన్నవించారు.

రాయబారవర్గం వారితో మాట్లాడుతూ మంత్రిగారు ఆలోచించి తగు చర్య తీసుకొంటామని హామీనిచ్చారు

సేవాసమితిలో అన్ని రాజకీయ పక్షాల వారున్న సంగతి పాఠకులకు విదితమే

ఉండి ప్రాంతంలో కలరా

ఉండి, నవంబరు 30

పశ్చిమగోదావరిజిల్లా ఉండికి రెండుమైళ్ళదూరంలో వున్న హరిజనవాడలో అయిదుగురు మృతిచెందినట్లు యింకా యిరువురికుండికి ఈ వ్యాధి సోకినట్లు తెలుస్తున్నది.

డిసెంబరు 15 న సమ్మెకు మున్సిపల్ కార్మికుల సంసిద్ధత

ఏలూరు, డిసెంబరు 1

ఏలూరు మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ ఎ వి సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్రసంఘ తీర్మానం మేరకు డిసెంబరు 15 న సమ్మెచేయ తీర్మానించారు మున్సిపల్ అధికారులకు తెలియజేశారు జీతాలను ఒకరోజు ఆలస్యంగాకూడా తీసుకో తీర్మానించారు

నవంబరు 28 న శ్రీ రంభా వెంకటప్పయ్యగారి అధ్యక్షతను జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పేషమిటీ రిపోర్టు రెండవభాగం ప్రకటించేవరకు మునిసిపల్ సిబ్బందికిస్తున్న యింటిఅద్దె అలవెన్సును కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం చేశారు.

విజయనగరంలో

విజయనగరం మున్సిపల్ కార్మికులు నిన్న ఉపాధ్యక్షులు శ్రీ పొకర అప్పారావుగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్రమున్సిపల్ వర్కర్సు యూనియన్ కార్యవర్గ నిర్ణయంమేరకు డిసెంబరు 15 న సమ్మెలో పాల్గొనుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

బందరులో

బందరు మున్సిపల్ వర్కర్సు సర్వసభ్య సమావేశం మొన్న కచేరీ మైదానంలో జరిగింది. సమావేశమునకు మున్సిపల్ కౌన్సిలరు, శ్రీ బిడుగు లక్ష్మయ్యగారు అధ్యక్షత వహించారు. సమావేశములో శ్రీ కుందేటి సుబ్బారావు, పి కాబుగార్లు ప్రస్తుత పరిస్థితులపై ఉపన్యసించారు తరువాత రాష్ట్రసంఘ తీర్మానానుసారం డిసెంబరు 15 న సమ్మె చేయాలని నిర్ణయిస్తూ, కమిషనరుగారికి నోటీసు యివ్వాలని తీర్మానించారు.

నూతన కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు.

నెల్లూరులో

నెల్లూరుటౌన్ మున్సిపల్ వర్కరు యూనియన్ సర్వసభ్య సమావేశం నేడు యూనియన్ అధ్యక్షులు శ్రీ టి. రాయప్పగారి అధ్యక్షతను జరిగింది

రాష్ట్రసంఘ ఆదేశానుసారం డిసెంబరు 15 తేదీన ఒకరోజు నిరసన సమ్మె చేయాలని జీతాలు యిచ్చేరోజు కాకుండా మరుసటిరోజు తీసుకోవాలన్నీ తీర్మానించారు.

గుంటూరులో

గుంటూరు మునిసిపల్ కార్మికుల సర్వసభ్య సమావేశం రాతునాగయ్యగారి అధ్యక్షతను నిన్నసాయంత్రం జరిగింది సమావేశంలో శ్రీ నాగయ్యగారు మునిసిపల్ కార్మికుల కనీస కోర్కెలపై మునిసిపల్ అధికారులు, ప్రభుత్వము అనుసరిస్తున్న మొండివైఖరిని వివరిస్తూ మాట్లాడారు.

తర్వాతడిసెంబరు 15నసమ్మెచేయాలని, 8 వ తేదీన జీతాలను నిరాకరించాలనీ తీర్మానించారు ఈ రేగింపుగానెళ్లి కమీషనరుకు సమ్మెనోటీసు నిచ్చారు



మహాకవి గురజాడ

సికింద్రాబాద్ సభలో ప్రసంగాలు

హైద్రాబాద్, డిసెంబరు 8

"లవణరాజుల వింటూంటే చీకటి గదిలో కూర్చున్నవాడికి కలుగు ప్రపంచంలోకి వచ్చి నట్లనిపించినది చిన్నకథలు ఆయన అనేకం వ్రాశారు అంటే చక్కగా వ్రాసేవారు మళ్ళీ పుట్టలేదు అని దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు సికింద్రాబాద్‌లో నిన్న జరిగిన గురజాడ వర్ధంతి సభలో ప్రసంగిస్తూ అన్నారు

ఈ వార్త కొంత భాగం నిన్న ఇచ్చాము. మిగతాది నేడు ఇస్తున్నాము సం)

కృష్ణశాస్త్రి ఇంకా ఇలా అన్నారు "19 వ శతాబ్దంవాటి మహామహా కవులంతా ఎంతసేపు ప్రాణిపా ఆనాటికి 'రెడీమేడ్'గా వున్న విషయాలను, వ్యక్తులను-ధర్మరాజు, హరిశ్చంద్రుడు, రాముడు, సీత - తీసుకొని రచనలు చేశారు కాని విషయాల మీదకు ఎవరూ దృష్టి ప్రసరించని ఆ రోజులలో శ్రీ గురజాడ "కన్యాశుల్కం" రచించడం ఆయన ప్రత్యేకత" తరువాత శ్రీ దిట్టుంగాచార్యులు ప్రసంగిస్తూ, యీ వాడు జరుగుతున్న విషయాలు ముందు జరుగబోయేవి మహాకవి గురజాడ ఏనాడో చెప్పారని అన్నారు

శ్రీయుతులు దాశరథి, శ్రీ వారా యూరెడ్డి, 'హాసం' కందుకూరి కావ్య గానం చేశారు

అధ్యక్షులు శ్రీ కాపీ ధర్మారావు ప్రసంగిస్తూ, సంఘ సంస్కర్తలు, దేశభక్తులు భాషా "సంస్కర్తలు, ఏ రంగంలో పని చేసేవారైనా ఆ యా రంగాలలో శ్రీ గురజాడ అప్పారావు గారికి అగ్రస్థానం ఇచ్చారు. ఆయనను తలమానికంగా భావిస్తారు" అన్నారు

"గురజాడను ఆనిఅంటున్న పెద్దలు మనకు చాల మేలు చేశారు వారు అలా అనడం మూలానే కాబోలు, రాష్ట్రంలో అన్ని మూలలా [illegible] లేనంతగా ఆయన జయంతి ఉత్సవాలను నేడు జరుపుకుంటున్నారు

"1960 లో ఆయన శతాబ్దంస్వర వర్ధంతి జరుపుకోవాలి" అని శ్రీ కాపీ ధర్మారావుగారు [illegible]ంచారు

శ్రీ లక్ష్మీకాంతమోహన్ పూర్ణకుంభ గానం చేశారు. తరువాతి శ్రీ అళ్వారు స్వామిగారి వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

అంతకు ముందు రోజున నాట్యకుటుంబం ఆధ్వర్యాన కూడా ఈ వర్ధంతి జరుపబడింది

సర్ సిల్క్ కార్మిక వివాదం

ట్రిబ్యునల్‌కు నివేదన

హైద్రాబాదు, డిసెంబరు 8

కాగజ్‌నగర్‌లోని సర్ సిల్క్ లిమిటెడ్ కంపెనీ అధిపతులకు, కార్మికులకు మధ్య వచ్చిన వివాదాన్ని పరిష్కరించడానికి హైద్రాబాద్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ కుపంపారు

లాగడ జరిగిన ఒక "లాకవుట్"లో కాలానికంతకూ వేతనాలివ్వాలన్న డిమాండ్లకై యీ వివాదం వచ్చింది.

కర్ణాటక సంగీత గోష్ఠి

సంగీత నాటక అకాడమీవారి ఆధ్వర్యాన ఫిబ్రవరిలో

హైద్రాబాద్, డిసెంబరు 8

1960 ఫిబ్రవరి 25, 26, 27, 28 తేదీలలో హైద్రాబాదులో కర్ణాటక సంగీతంపై ఒక గోష్ఠిని జరపడానికి ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ నిశ్చయించింది. ఇందుకొరకు సంగీత శాస్త్రజ్ఞులు, సంగీత విద్వాంసులతో నిపుణుల సంఘాన్నొకదానిని నియమించారు వీరు కర్ణాటక సంగీత శాస్త్రానికి సంబంధించిన అనేక విషయాలపై వ్యాసాలు వ్రాసి గోష్ఠిలో చదువుతారు, చర్చలలో పాల్గొంటారు. ఈ నాలుగు రోజులు సాయంత్రం నిర్వహింపబడే, పాటకచేరీలలో సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు పాల్గొంటారు

ఈ గోష్ఠికి శ్రీ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మగారు అధ్యక్షత వహిస్తారు

అరవింద్ ఫ్లై ప్రెస్సులు

మెటల్‌కటింగ్, ఎంబోసింగ్, స్టాంపింగ్ డీప్ డ్రాయింగ్‌లకు ఉపయోగపడును

నెం 1 టు 10 సింగిల్ సైడ్

నెం 8-2 18 డబుల్ సైడ్

రెండు స్తంభాల ప్రెస్సులు నాస్తంభాల ప్రెస్సులు గేమ్‌లాప్ హెవి డ్యూటీ పనులకు ఉపయోగం.

హిందూస్తాన్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్,

234/C రిపన్ రోడ్, నగ్రీకాంపౌండ్ బొంబాయి 8

ప్రణాళికాబద్ధ పురోగతి

పత్రికా గోష్ఠిలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ప్రణాళికాబద్ధ పురోగతిని ఒక అత్యవసర పరిస్థితిగానే తాను పరిగణిస్తున్నానని ప్రధాని నెహ్రూ నేడు తన పత్రికా గోష్ఠిలో చెప్పారు (ఈ గోష్ఠి వివరాలలో తొలిభాగం నిన్న ఇచ్చాము మిగతాది నేడు ఇస్తున్నాము - సం)

"ఎప్పుడైనా, ఏ దేశానికైనా సంక్షోభం ఎదురైనప్పుడు, ప్రమాదం సంభవించినప్పుడు ఎవరు ఏతరగతికి చెందినా అలాంటి ప్రమాదాన్ని ఎదుర్కొని నిలబడాలనే కాంక్ష విస్తృతంగా వుంటుంది" అని నెహ్రూ అన్నారు

ఇది కమ్యూనిస్టు పార్టీకూడ వర్తిస్తుందా అని ఒక విలేఖరి ప్రశ్నించగా "అది వ్యక్తులందరికీ వర్తిస్తుందని" ప్రధాని నెహ్రూ చెప్పి, కమ్యూనిస్టుపార్టీకి చెందిన కొందరు వ్యక్తుల విషయంలో ప్రస్తుతం ఏమి జరుగుతున్నదో చూడవలసిన్నారు.

పిమ్మట పంచవర్ష ప్రణాళికాభివృద్ధి అవకాశాలను, చైనాతో ఏర్పడిన సరిహద్దు వివాదాన్ని ప్రస్తావించి "ఈ ప్రణాళికకు సంబంధించినంత వరకూ కొన్ని పరిమితులున్నమాట వాస్తవమే, ఇవి మనకున్న పరిమిత సామర్థ్యంవల్ల కలిగినవే. అంతేగాక అన్ని రకాల పార్టీలకు చెందినవారందరూ మన ప్రణాళిక చాల పెద్దదిగా వుండాలని, దేశ ఆర్థికాభివృద్ధికి అంగీకరించారు" అని శ్రీ నెహ్రూ చెప్పారు ఇప్పుడే గనుక తగినంత త్రవ్వు చేయకపోతే ముందుముందు మరింత ఎక్కువ భారాన్ని మోయవలసి వస్తుందన్నారు

భారత, చీనా దేశాలమధ్య 1950 లో జరిగిన రహస్య ఉత్తరప్రత్యుత్తరాల విషయం ప్రస్తావించి ఇందులో ఏదేశానికైనా బయటినుండి ప్రమాదం వచ్చినట్లయితే రెండవదేశం సహాయ పడుతుందన్న విషయం వుల్లేఖించబడిందనీ, ఇదేమీ మిలిటరీ సఖ్యతకాదనీ నెహ్రూ అన్నారు.

బ్రిటిష్ ఎన్నికల్లో లేబరుపార్టీ ఓడిపోవడాన్ని బట్టి ప్రపంచంలో సోషలిజం తిరోగమన ముఖమైందని శ్రీ బిర్లా చేసిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ నెహ్రూ ఇలా అన్నారు

ఆయన అలా భావించి ఉండవచ్చు కాని నా అభిప్రాయాలు వేరుగా వుంటాయి. మనం సోషలిజంగురించి మాట్లాడేటప్పుడు రెండు విషయాలను గమనించాలి - ఒకటి నైతికం, రెండోది ఆచరణయోగ్యం - ఇప్పటికే కడుపునిండినవారు ఒక విధంగా ఆలోచించవచ్చు, మార్పు అంటే వారికి ఇబ్బంది, తమకున్న సంపద ప్రమాదాన్ని ఎదుర్కొనవలసి రావడం వారి కిష్టంవుండదు. అయితే సంపన్నులు కానివారి భావం వేరుగా వుంటుంది, తమ దారిద్ర్యాన్ని అధిగమించి బాగు త్వరగా ముందుకు పోగోరుతారు" అని ప్రధాని నెహ్రూ చెప్పారు

అమెరికా అధ్యక్షుడు భారతదేశానికి వచ్చినప్పుడు ప్రధాని నెహ్రూతో నిరాయుధీకరణ, జర్మనీ సమస్య, భారత - చైనా సరిహద్దు వివాదం, భారతప్రణాళిక కార్యక్రమం మున్నగు విషయాలను ఆయనతో చర్చించే అవకాశ మున్నదని ప్రధాని నెహ్రూ సూచనప్రాయంగా వ్యక్తం చేశారు

ఈ గోష్ఠిలో చైనా విషయాన్ని నెహ్రూ బహుకొద్దిసార్లు మాత్రమే క్లుప్తంగా ప్రస్తావించారు.

అస్సాంలోని నాగాంగ్‌లో లోకసభ స్థానానికి జరిగిన ఉపఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థి నెగ్గి, కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోడం విషయమై విలేఖరులు ప్రశ్నించగా తనకు "ఆ ఎన్నిక అంతా చాలవరకు తులప్రాతిపదికపైన జరిగింది" అని సమాచారం అందినదనీ, కాని తానుమాత్రం "ఆ సమాచారాన్ని సంపూర్ణమైన వివరణగా అంగీకరించను" అని ప్రధాని నెహ్రూ చెప్పారు

సీతాఫలం గింజలు ప్రమాదకరం

ప్రభుత్వ ప్రకటన

హైద్రాబాద్, డిసెంబరు 8

సీతాఫలం గింజలను ఆడుకోడానికి పిల్లలకివ్వడం చాల ప్రమాదకరమని ప్రభుత్వం కోడొక ప్రకటన చేసింది. వాటిని పిల్లలు మింగితే ప్రమాదకరాత్తు అవడం పిరితిత్తులలో చేరవచ్చుననీ, అతర్వాత ఎంత అత్యుత్తమ వైద్య సహాయం పొందినప్పటికీ అందువల్ల కలిగే దుష్ఫలితాలను తొలగించటం సాధ్యంకాదని ఆ ప్రకటనలో తెలిపారు అందుచేతపిల్లలు అలాంటి వాటితో ఆడుకోకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని హెచ్చరించారు

ఇండియాలో చైనీయుల సంఖ్య

రాజ్యసభలో హోంమంత్రి జవాబు

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఇటీవలకాలంలో కాలింపాంగ్‌లో కొందరు చైనీయులున్నట్లు తెలిసిందనీ, ప్రస్తుతం అక్కడున్న చైనావారి సంఖ్య ఒక ఏడాది క్రితం కాటికంటె బహుశా ఎక్కువ కావచ్చుననీ హోంమంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు

కాలింపాంగ్‌లో వుండగోరిన విదేశీయులందరూ ప్రత్యేక అనుమతి పత్రాలు పొందవలెనని నిబంధనలు ఏర్పరచామన్నారు. కలకత్తాలో నివసిస్తున్న చైనీయులు గత 40 ఏండ్ల నుంచి వుంటున్నారో లేక ఇటీవల కాలంలోవచ్చారో తెలుసుకోవడానికి లెక్కలు సేకరిస్తున్నామని చెప్పారు. ఇతర ప్రాంతాలలో వారి సంఖ్య పెద్ద దేమీ కాదన్నారు.

1959 అక్టోబరు 81 వ తేదీనాటికి రిజిస్టరయిన చైనీయులు 11,942 మంది అని శ్రీ పంత్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు భారతదేశంలో నివాసమేర్పరచుకోవడానికి వారిదగ్గర సరైన పత్రాలున్నాయో లేవో తెలుసుకోడానికి తగు వద్ద సమాచారం లేదన్నారు కాని దీనిమీద ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోందని చెప్పారు.

భారతదేశంలో ఇటీవల చైనావారి సంఖ్య పెరిగిందీ, లేనిదీ కాలేమీ చెప్పలేననీ, రిజిస్ట్రేషనుకు సంబంధించి నంతవరకు 16 ఏండ్లు పైబడిన వారికి, 1988 లో యీ చట్టం తయారైనప్పటినుంచీ యీ దేశానికి వచ్చిన వారికి వర్తిస్తుందని చెప్పారు.

ఏ విదేశీయుడైనా తన నివాస కాలాన్ని పొడిగించగోరితే ఏటా ఆ పొడిగింపుకోసం దరఖాస్తు పెట్టుకోవాలన్నారు.

అయితే రిజిస్టరయిన వారికంటె హెచ్చు సంఖ్యలోనే చైనావారు దేశంలోవుండవచ్చునన్నీ యీ రిజిస్ట్రేషన్ చట్టం తయారుకాక పూర్వమే వచ్చినవారికి యీ చట్టం వర్తించకపోవడమే అందుకు కారణమని అన్నారు

అంధ్ర, మద్రాసు సరిహద్దు బిల్లు

పార్లమెంటు ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 8

ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలమధ్య సరిహద్దులను సరిదిద్దే బిల్లును నేడు పార్లమెంటు ఆమోదించింది కేంద్ర ప్రభుత్వం నిర్ణయించకోయే తేదీనుండి ఇది అమలులోకి వస్తుంది.

ఈ బిల్లుకు లోక్‌సభ ఇదివరకే ఆమోదం తెలిపింది. నేడు రాజ్యసభ కూడదీనిని ఆమోదించింది.

ఈ బిల్లు ప్రకారం, చిత్తూరు జిల్లాలోని తిరుత్తని, మరిరెండు తాలూకాలకు చెందిన 818 గ్రామాలు మద్రాసులో చేరతాయి మద్రాసు రాష్ట్రానికి చెందిన 151 గ్రామాలు ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయి.

డా హెచ్ ఎన్. కుంజ్రూ ప్రసంగిస్తూ యీ బిల్లుకు ప్రాతిపదికగా తీసుకొన్న శ్రీ పట్టాస్కర్ సూత్రాలు పరస్పర విరుద్ధంగావున్నాయనీ, కాంగ్రెసు సభ్యులంటున్నట్లు ఆ ఇరుప్రాంతాల ప్రజలూ దానికి సుముఖులనిచెప్పడాన్ని తాను అంగీకరించనని చెప్పారు.

చర్చకు సమాధాన మిచ్చిన శ్రీ

పఠాన్‌కోట ప్రేలుడుకు కారణం

విదేశీ ఏజంట్లు

అంబాలా, డిసెంబరు 8

గత ఆదివారం పఠాన్‌కోట్ వద్ద రైల్వే పట్టాలమీద జరిగిన ప్రేలుడు ప్రమాదానికి విదేశీ విధ్వంసకులు కారకులని యిప్పుడు అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పఠాన్‌కోట్ నుండి ప్యాసింజరు యింజన్ ప్రేలుడువల్ల దెబ్బతిన్నది. ఈ ప్రేలుడు కుపయోగించిన వస్తువులను బట్టి అది ఒక ఆధునిక ఆయుధ కర్మాగారంలో తయారైవుండాలని అధికార్లు భావిస్తున్నారు ఈ ప్రేలుడు పదార్థాలు రైలుపెట్టెలుక్రింద వరుసగానూ, సమాంతరంగానూ పేర్చబడియున్నాయని, అదృష్టవశాత్తు అందులో ఒకటి ప్రేలలేదని, లేకపోతే చాలాభారీయెత్తున నష్టం సంభవించి వుండేదని ఈ వర్గాలవారు వ్యాఖ్యానించారు.

ఈ అమృత్‌సర్ - పఠాన్‌కోట్ రైలు మార్గంలో ఈ ప్రేలుడు సంభవించడం ఈ ఏడాది యిది రెండవ పర్యాయమని, ఇదివరకు జనవరిలో ఒకమాటు ప్రమాదం సంభవించిందని, అప్పుడుకూడా యిప్పటిమాదిరిగానే ప్రేలుడు పదార్థాలు పేర్చబడి వున్నాయని అధికారులు అన్నారు.

ఈ ప్రమాదానికి కారకులైనవారిని అన్వేషించడానికి తీసుకోవలసిన చర్యలనుగురించి పఠాన్‌కోట్‌లో ఉన్నత అధికారుల సమావేశం జరిగింది.

రాత్రింబవళ్లు ఈ ప్రాంతంలో రైలు మార్గాన్ని కాపలా కాస్తున్నారు ప్రేలుడు పదార్థాల చట్టంక్రిందను, రైల్వే చట్టంక్రిందను రైలును ప్రేల్చేయాలన్న నేరాలను రైల్వే పోలీసులు నమోదు చేశారు. ప్రేలుడు జరిగిన స్థలం దగ్గరనుంచి 10 మైళ్లవరకు చుట్టుప్రక్కల సోదాలు జరిగాయి.

సింహళానికి చట్టవిరుద్ధంగా వెళ్లే భారతీయులపై నిఘా

కొలంబో, డిసెంబరు 8

భారతదేశం నుండి చట్టవిరుద్ధంగా వచ్చేవారిని నిరోధించే తలంపుతో ఒక కేంద్ర డైరెక్టరేటును స్థాపించాలని సింహళ ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రస్తుతం ఈసమస్యపై ప్రభుత్వాధికారులు, మిలిటరీ అధికారులు తీసుకుంటున్న చర్యలను యీ డైరెక్టరేటు సమన్వయ పరుస్తుంది.

హైద్రాబాద్‌లో లారీప్రమాదం

బాలుని మరణం

హైద్రాబాద్, డిసెంబరు 4

నేడు ఘోషామహల్ వద్ద సంజీవరెడ్డి అనే ఆరేండ్ల బాలుడు లారీ ప్రమాదంలో మరణించాడు.

పిల్లవాడు! పాఠశాలనుండి ఇంటికి వచ్చి ఇంట్లో పుస్తకాలు పారవేసి ఆడుకోవటానికి వీధిలోకి రాగానే ప్రక్కనుండి లారీదూసుకొని వచ్చి అతణ్ణి పొట్టనెట్టుకొంది.

దాతార్ ప్రస్తుతంమద్రాసురాష్ట్రంలో నున్న ఆరణియార్ ప్రాజెక్టు యీ బిల్లు అమలులోకి వచ్చినందువల్ల ఆంధ్ర ప్రదేశ్‌కు పోతుందన్నారు అయితే ప్రస్తుతం దీనిక్రింద సాగు అవుతున్న 84 గ్రామాలూ (మద్రాసుకు చెందినవి 21, ఆంధ్రకు చెందినవి 18) ఇకముందుకూడ యీ ప్రాజెక్టుక్రిందనే సాగవుతా యన్నారు.

శ్రీ భూపేష్ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

అభివృద్ధి చెందలేదని శ్రీ మొరార్జీ అన్నారు. ప్రపంచంలోనే ఇలాటివి జరుగలేదన్నారు. అయితే తాము తీసుకుంటున్న అప్పులకు ఎలాంటిమరకులు లేవన్నారు విదేశ సహాయం లేకపోతే దేశం అభివృద్ధి చెందడానికి దీర్ఘకాలం పడుతుందన్నారు. దేశం చాలా కాలంవరకూ పేదరికంతో వుంటే తరుణంటివారి రాజకీయాలకు బాగా అనుగుణంగా వుండగలదని శ్రీ భూపేష్‌గుప్త భావిస్తున్నట్లు కనపడుతున్నదని శ్రీ మొరార్జీ ఆరోపించారు.

చర్చకు శ్రీ భూపేష్‌గుప్త జవాబు

చర్చకు శ్రీ భూపేష్‌గుప్త జవాబు చెపుతూ తాను లేవనెత్తిన అంశాలకు సూటిగా సమాధానం చెప్పకుండా ఆర్థికమంత్రి చర్చలోకి రాజకీయాలను ప్రవేశపెట్టి తప్పుకున్నారని విమర్శించారు.

ఆయనిలా అన్నారు.

నేను విదేశాలనుండి తెస్తున్నరుణాలకు వ్యతిరేకత వెల్లడించడంలేదు ఆ రుణాలను స్వీకరించేటు వ్యక్తులుగానీ ప్రభుత్వమే తీసుకోవాలని నేనుకోరుతున్నాను ఆదిధంగా పబ్లిక్ రంగాన్ని బలపరచుకోవాలనేది నా కోర్కె అలా కాకుండా యిప్పుడు ఆర్థికమంత్రి మన దేశాన్ని విదేశపెట్టుబడిదారుల దోపిడీకి విచ్చలవిడిగా వదలి వేస్తున్నారు. ఈధోరణినే నేను విమర్శించుతున్నాను. మన ఆర్థిక వ్యవస్థపై విదేశీయుల పట్టులేకుండా చేయాలని మాత్రమే నేను కోరుతున్నాను.

కమ్యూనిస్టుపార్టీనుండి బహిష్కరణ

వరంగల్, నవంబరు 80

అజాంజాహి కర్మర్స్ యూనియన్ ఎన్నికలలో పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటువేసినందుకు రడం ముత్తయ్య, వర్గ ఎర్రయ్యలను కమ్యూనిస్టుపార్టీనుండి తొలగించారు.

కాశ్మీరులో పెద్దవంతెనకు ప్రారంభోత్సవం

శ్రీనగర్, డిసెంబరు 8

కాశ్మీరులోయలో జీలంనదిపై గల 510 అడుగులుగల రహదారీ వంతెనకు కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ప్రారంభోత్సవంచేశారు ఈ వంతెనపై ముమ్మరమైన రద్దీ ఉంటుంది ఇది కాశ్మీరు లోయలో పెద్దవంతెన. ఈ వంతెనను సోపూర్ వద్ద నిర్మించారు ఈ పట్టణం శ్రీనగర్‌కు 80 మైళ్ళ దూరం.

ఈ వంతెన నిర్మాణానికి 80 లక్షల రూపాయలు ఖర్చయింది దీనినిర్మాణం మూలంగా, జీలంనది నీరు ఎట్టి అవరోధం లేకుండా పూంచ్‌కు వెళుతుంది



ASP LIC AS-12 A TE

1959 బోనస్ సంవత్సరం

ఇప్పుడే లాభములతోగల పట్టాను తీసుకోండి!

త్వరలోనే రెండవ మదింపు

1959 డిశంబరు 31 తేదీకి జీవిత బీమా కార్పొరేషను ఆస్తి అప్పుల రెండవ మదింపు జరుగును ఆ తేదీన అమలులో వుండి అర్హతగల లాభములతో కూడిన పట్టాలన్నీ ఈ మదింపువల్ల శేరే లాభాలను పొందుటకు హక్కును పొందివుండును.

1957 డిశంబరు 31 వ తేదీకి జరిగిన మదింపువల్ల కార్పొరేషను జారీచేసిన లాభాంతోగల పట్టాలపై ఈ క్రిందిరేట్ల ప్రకారము బోనస్సు ప్రకటించుటకు తగినంత లాభములు శేరినవి

ఎండోమెంటు బీమాలు: సం॥కు రు 1000 ల బీమాకు మొత్తమునకు రు 14 లు

పూర్తి జీవిత బీమా: సం॥కు రు 1000 ల బీమాకు మొత్తమునకు రు 17½ లు

ముఖ్య గమనిక: బీమా మొత్తమును తగ్గించి చెల్లించి వేసిన (పెయిడప్ చేసిన) పట్టాలుగాని లేదా 1959 డిశంబరు 31 వ తేదీకి ముందు మురిగిపోయిన పట్టాలుగాని లాభములను పొందుటకు తగవు.

మీ బీమా పట్టాను తద్రమముగా వుంచండి. సక్రమముగా ప్రీమియములు చెల్లించండి. రెండవ మదింపువల్ల శేరే లాభములకు మీ పట్టా అర్హత పొందునట్లు చూడండి.

జ్ఞాపకముంచుకోండి 1959 బోనస్ సంవత్సరం

లైఫ్ ఇన్‌స్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ప్రత్యేకంగా అడగండి!

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన

బెడ్‌ఫోర్డ్

(డీసిల్ & పెట్రోల్)



మీకు ఎలాంటి కలివలైన వనులున్నప్పటికీ పరవాలేదు.

బెడ్‌ఫోర్డులు చాలా ఉత్తమమైన ట్రక్కులు ఎలాంటి పనినైనా చేయగలవు బలిష్ఠతకు, నమ్మకమునకు, ఆశ్చర్యపరచే నడకకు శ్రవంచమందంతటా ఆవరేల్లచే ప్రశంసించబడి ఏ వాతావరణంలోనైనా ఎంతటి చెడ్డ రోడ్ల మీదనైనా మంచి నడకతో పోవును

బలమైన ఫ్రేమ్, ఫోర్ స్పీడ్ సింక్రోమేష్ గేర్‌బాక్సు, స్టర్డీ హైపాయిడ్ రేర్ యాక్సిల్, నమ్మకమైన బ్రేకులు కలిగివుండిన నేమి రోడ్లమీద నడిచే ట్రక్కులలో సాటిలేని మేటి బెడ్‌ఫోర్డ్

* జి వి డబ్ల్యు 18,500 పౌన్లు * దాని తరగతిలో ఉత్తమ పనితనం తక్కువ ధర కల్గినది.

హిందుస్తాన్ మోటార్సు లిమిటెడ్, 8, ఇండియా ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా - 1

డీలర్లు యస్ యమ్ అబ్దుల్‌హక్ సాహెబ్ & బ్రదర్స్, రంగయప్పారావు పేట - విజయవాడ-1

శ్రీ కృష్ణామోటార్ & యింజనీరింగ్ వర్క్స్, విజయనగరం సిటీ.

బెడ్‌ఫోర్డ్

ధర ఎక్స్‌ప్రెస్ బాడీ } J4—167" W B పెట్రోల్ - 17880/-

అమ్మకం నమ్మబడదగు } J4—167" W B డీసెల్ - 23842/

జెనరల్ మోటార్సు వారి ప్రొడక్టు

ప్రపంచంలో అతి పెద్ద మోటార్లు తయారుచేయు సంస్థ

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు, పీటుకూరు బలరామమూర్తి: విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-2.